TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana

## చిక్కుల్లో ప్రపంచ యాత్రికుడు, ప్రముఖ యూట్యూబర్ అన్వేష్..

ప్రపంచ యాత్రికుడు, ప్రముఖ యూట్యూబర్ అన్వేష్‌పై సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. వీడియోలో అనుచిత వ్యాఖ్యలు, ఆరోపణలు చేశాడని ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.
హైదరాబాద్: ప్రపంచ యాత్రికుడు, ప్రముఖ యూట్యూబర్ అన్వేష్ చిక్కుల్లో ఇరుక్కున్నాడు. హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాప్ ల ద్వారా 300 కోట్ల రూపాయలు కొట్టేసారంటూ తెలంగాణ డీజీపీ జితేందర్ సహా పలువురు ఐఏఎస్‌లపై యూట్యూబర్ అన్వేష్ సంచలన ఆరోపణలు చేశాడు. దీనిపై సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో అన్వేష్ పై కేసు నమోదు చేశారు. డీజీపీ, ఐఏఎస్‌లపై తీవ్ర ఆరోపణలు..రాష్ట్ర డీజీపీ జితేందర్, హైదరాబాద్ మెట్రో ఎండి ఎన్వీఎస్ రెడ్డి, మాజీ సీఎస్ శాంతి కుమారి, ఐఏఎస్ అధికారులు దానకిషోర్, వికాస్ రాజ్ తదితరులు మెట్రోలో బెట్టింగ్ యాప్ ల ప్రచారం ద్వారా 300 కోట్ల వరకు కొట్టేశారు .

సంపుటి : 15 సంచిక :79 ఎడిటర్ : జేరిపోతుల సంపత్ కరీంనగర్, హైదరాబాద్ సోమవారం 05-05-2025

# మామిడి పండ్లు కాదు..
# కాలకూట విషం!

జగిత్యాల, కరీంనగర్ మామిడి మార్కెట్లలో కాల్షియం కార్బైడ్‌తో మామిడి పండ్లను కృత్రిమంగా పక్వానికి తీసుకురావడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. హైకోర్టు ఇప్పటికే ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేసింది. కానీ, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదకరమైన పద్ధతి ఇంకా కొనసాగుతోంది.
ఉదయం ఆకుపచ్చ రంగులో ఉన్న కాయ.. సాయంత్రానికే పసుపుపచ్చ కలర్ పులుముకుని పండవుతుంది. ఏ మంత్రదండముంటేనో సాధ్యపడే ప్రక్రియే కాదది. జస్ట్ క్యాల్షియం కార్బైడ్ ఉంటే చాలు. చూడ్డానికీ రంగు వావ్ అనిపించేలా ఉన్నా.. తింటే మాత్రం రుచిపచీ ఉండదు. పైగా అదో విషతుల్యం. మనల్ని ఊరించే మామిడిపండు కోసం మనమే డబ్బులిచ్చి విషాన్ని కొనుక్కోవడమన్నమాట. విషంగా మారుతున్న మామిడి గురించి ఇప్పుడు తెలుసుకుందాం..
మామిడి మార్కెట్ లు అంటే ఎక్స్పోర్ట్ క్వాలిటీ అని పేరు పడింది.





కానీ, అదే సమయంలో ఆ పండ్లు తింటే అద్భుతమైన రుచి, ఆస్వాదేనమోగానీ.. నయం కాని రోగాల బారిన పడటం ఖాయమనే పేరునూ మూటగట్టుకుంటోంది ఈ మార్కెట్. జగిత్యాల, కరీంనగర్ మార్కెట్ లో ప్రతీ ఏడూ సుమారు 70 నుంచి 80 కోట్ల రూపాయల టర్నోవర్ తో బిజినెస్ జరుగుతుంది. 35 వేల నుంచి 45 వేల టన్నుల మామిడి ఈ మార్కెట్ కు చుట్టుపక్కల తోటల నుంచి తరలివస్తుంది. అయితే, ఈ మార్కెట్ స్థానికుల చేతుల్లోంచి.. ఏకంగా ఇతర రాష్ట్రాలవారి చేతుల్లోకి వెళ్లిపోయింది. ఇక్కడి నుంచి ఉత్తరాదికి ముఖ్యంగా ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, పంజాబ్, మహారాష్ట్ర వంటి పలు రాష్ట్రాలకు మామిడిపండ్లను ఎగుమతి చేస్తారు. అయితే, ఆ మామిడి పళ్లల్లో కార్బైడ్ కలపడం వివాదాస్పదంగా మారుతోంది. హైకోర్ట్ కూడా మామిడి పండ్లను మాగబెట్టే విషయంలో కార్బైడ్ వాడకంపైనా.. పర్యవేక్షించాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్స్ లేకపోవడంపైనా ప్రభుత్వంపై సీరియస్ అయింది.మామిడి మార్కెట్ లో మనకు అక్కడక్కడా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అప్రూవల్ అయిన ఇథలీన్ రీపెనర్ కవర్స్ దర్శనమిస్తాయి. ఈ ప్యాకెట్స్ లో పౌడర్ ద్వారానో.. లేక, గ్యాస్ పద్ధతిలోనో మాగబెట్టడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. కానీ, ఈ ప్యాకెట్స్ మనకు మార్కెట్ లో కనిపిస్తున్నా%ొా% లోలోపల వాడేది మాత్రం కాల్షియం కార్బైడే. ఎప్పుడైతే ఒక ప్యాకెట్ ను నీళ్లల్లో ముంచుతున్నారో అది ఇథలీన్ రీపెనర్ కాదన్నట్టు. అయితే, జరుగుతున్న ఈ

మిగతా 2 లో..

# నక్సల్స్ తో మాటల్లేవు
## చర్చల ఊసేలేదన్న కేంద్ర మంత్రి బండి సంజయ్




నక్సల్స్ తో చర్చల ఊసేలేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంతో మంది నేతల్ని మందు పాతర పెట్టి పేల్చి హత్య చేసింది మావోయిస్టులు కాదా అని ఆయన ప్రశ్నించారు.
కరీంనగర్: కేంద్ర ప్రభుత్వం ఎన్‌కౌంటర్, కాల్పులపై వెనక్కి తగ్గి మావోయిస్టులపై చర్చలు జరపాలని.. ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ సహా పలు పార్టీలు ఎన్డీయే ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు కొన్ని పార్టీల నేతలు ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు లేఖలు సైతం రాశారు. ఆపరేషన్ కగార్ ఆపేదే లేదని, మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్ అంటూ కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ లోని కొత్తపల్లిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం నాడు హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తపల్లిలో బండి సంజయ్ మాట్లాడుతూ.. మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టన పెట్టుకున్నోళ్లతో ఎలాంటి చర్చలు ఉండవు. మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్ ప్రభుత్వం. గతంలో మందుపాతరలు పెట్టి కాంగ్రెస్, బీజేపీ, టీడీపీసహా ఎంతో మంది నేతలను చంపినోళ్లు నక్సల్స్ కాదా.
ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులు. వాళ్లు తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు. కేంద్రం తీసుకున్న కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. ఇది కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరంగా ఉంది. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ సర్కార్ చేపట్టనున్న కులగణను పొంతనే ఉండదు.

మిగతా 2 లో..

## మిస్ వరల్డ్ ఏర్పాట్లను సమీక్షించేందుకు హైదరాబాద్‌కు వచ్చిన మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈవో జూలియా మోర్లి

తెలంగాణ వేదికగా త్వరలో ప్రారంభం కానున్న మిస్ వరల్డ్ 2025 పోటీల ఏర్పాట్లను పరిశీలించేందుకు మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈవో, చైర్ పర్సన్ జూలియా మోర్లి హైదరాబాద్‌కు వచ్చారు. హైదరాబాదులో జరగనున్న మిస్ వరల్డ్ 2025 పోటీల ఏర్పాట్లను సమీక్షించేందుకు టీమ్ నగరానికి వచ్చింది. లండన్ లోని మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈవో, చైర్ పర్సన్ జూలియా ఈవేలిన్ మోర్లి శుక్రవారం (మే 2న) ఉదయం హైదరాబాద్ కు చేరుకున్నారు. శుక్రవారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న జూలియాకి సాంప్రదాయపద్ధంగా ఘన స్వాగతం పలికారు. త్వరలో నిర్వహించనున్న మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ కోసం జరుగుతున్న ఏర్పాట్లతో పాటు, మిస్ వరల్డ్ కాంటెండర్స్ పర్యటించే పలు ప్రాంతాల లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించనున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్లకు సంబంధించిన అంశాలపై జూలియా మోర్లి సంబంధిత ఏజెన్సీలు, పలు విభాగాల అధికారులు, ప్రతినిధులతో సమీక్షించనున్నారు.
ప్రతిష్టాత్మక అందాల వేడుకకు తెలంగాణ వేదిక మిస్ వరల్డ్ పోటీలు అంటే ప్రపంచంలోనే ఓ అరుదైన వేడుక. వివిధ దేశాల నుంచి అందగత్తెలు పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి తెలంగాణ వేదికగా మారింది. హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ అందాల వేడుకలకు ప్రపంచమంతా




మిగతా 2 లో..

## ప్రధాని మోదీతో ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ..
### కీలక అంశాలపై చర్చలు

జమ్ము కశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రదాడి తరువాత పాకిస్తాన్ పై భారత్ ఆంక్షలు విధిస్తూ ఏకాకిని చేసే చర్యలు ముమ్మరం చేసింది. మరోవైపు ఐఏఎఫ్ చీఫ్ మార్షల్ ప్రధాని మోదీని కలిశారు. భారత వాయుసేన అధినేత ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ఢిల్లీలోని తన లోక్ కళ్యాణ్ మార్గ్ నివాసంలో ఆదివారం నాడు ప్రధాని మోదీతో ఐఏఎఫ్ చీఫ్ మార్షల్ భేటీ అయ్యారని వార్తా సంస్థ ఏఎన్ఐ తెలిపింది. ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న సమయంలో ఈ భేటీ ప్రాదాన్యత సంతరించుకుంది. ఈ భేటీ అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ నివాసం నుంచి అమర్‌ప్రీత్ సింగ్ వెళ్లిపోతూ కనిపించారు. ఇండియన్ నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి శనివారం ఢిల్లీలోని తన నివాసంలో ప్రధాని మోదీని కలిశారు. ఒక రోజు తర్వాత ఐఏఎఫ్ చీఫ్‌తో మోదీ నేడు సమావేశం అయ్యారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం నెలకొన్న పరిస్థితుల్లో ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశం తర్వాత వీరు ఒక్కొక్కరుగా వెళ్లి భేటీ అయి చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్

మిగతా 2 లో..





# పీవోకేలో ప్రజల్ని బలివ్వడానికి పాకిస్తాన్ కుట్ర

పాకిస్తాన్ సైన్యం పీవోకేలో ప్రజలను బలివ్వాలని నిర్ణయించుకుంది. వారికి మిలటరీ ట్రైనింగ్ ఇస్తోంది. పాకిస్తాన్ సైన్యం కుట్రపూరితంగా వ్యవహరిస్తోంది. పీవోకేను ఉగ్రవాద కేంద్రంగా మార్చిన ఆ దేశం ఇప్పుడు అక్కడి ప్రజల్ని బలి పశువులుగా చేసేందుకు నిర్ణయించుకుంది. వారికి మిలటరీ ట్రైనింగ్ ఇస్తోంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో(%ాశీఖ%)లో స్థానికులకు పాకిస్థాన్ ఆర్మీ శిక్షణ ఇస్తోంది. పాకిస్తాన్ ఆక్రమిక కశ్మీర్ లోని ఉగ్రవాద కేంద్రాలపై భారత్ దాడులు చేయడం ఖాయమని నమ్మడంతో అక్కడి ప్రజలని రెచ్చగొట్టి మీరే సైనికులు అని ఆయుధాల్లో ట్రైనింగ్ ఇస్తోంది. పీవోకేలో పాకిస్థాన్ సైన్యం శిక్షణా శిబిరాలను విస్తృతంగా ఏర్పాటు చేసింది. ఆ శిబిరాలలో స్థానికులకు ఆయుద్ధాలను వినియోగించడంలో శిక్షణ ఇస్తున్నారు. భారత్ చేసే దాడులకు ప్రాణనష్టం ఎక్కువగా ఉంటుందని అందుకని సైన్యాన్ని దూరం పెట్టి.. స్థానిక ప్రజల్ని బలి చేసే ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు పహల్గాం ఉగ్రదాడి వెనుక ఉన్న ఉగ్రవాదులను, ఆ కుట్రలో భాగమైన వారిని వారి ఊహకు అందని విధంగా శిక్షిస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. రక్షణ శాఖ అధికారులతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలోనూ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద దాడికి భారతదేశం స్పందించే విధానం, లక్ష్యాలు, సమయాన్ని నిర్ణయించే విషయంలో సాయుధ దళాలకు

మిగతా 2 లో..

# పాక్‌కు జల సంక్షోభం!
## బగ్లిహార్ డ్యామ్ వద్ద చినాబ్ నీటిని నిలిపివేసిన భారత్..

పాకిస్తాన్‌కు భారత్ మరో షాకిచ్చింది. చినాబ్ నదిపై ఉన్న బాగ్లిహార్ డ్యామ్ నుంచి నీటి విడుదలను భారతదేశం నిలిపివేసింది త్వరలో జీలం నదిపై ఉన్న కిషన్‌గాంగ్ డ్యామ్ వద్ద ఇలాంటి చర్యలను చేపట్టాలని భావిస్తున్నట్లు ఓ అధికారి వార్తా సంస్థ పీటీఐతో అన్నారు. ఈ జలవిద్యుత్ ప్లాంట్లు రాంబన్, జమ్మూలోని బాగ్లిహార్, ఉత్తర కాశ్మీర్‌లోని కిషన్‌గాంగ్ డ్యామ్ ద్వారా భారతదేశం నుంచి పాకిస్తాన్‌కు నీటిని విడుదల చేస్తారు.

### సింధు జలాల ఒప్పందపై నిషేధం నుంచి వరుస చర్యలు

ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలోని బైసరన్ లోయలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడితో భారత్, పాకిస్తాన్ మధ్య పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఆ ఉగ్రదాడిలో నేపాల్ టూరిస్ట్ సహా 26 మంది ప్రాణాలు కోల్పోయారు, వారిలో ఎక్కువ మంది పర్యాటకులు ఉన్నారు. పహల్గాంలో టెర్రరిస్టుల దాడి తరువాత భారతదేశం సింధూ జలాల ఒప్పందం నిషేధించినట్లు ప్రకటించింది. 1960లో ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిత్వం వహించిన దశాబ్దాల నాటి ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా నిషేధించింది. భారతదేశం నుంచి పాకిస్తాన్ కు సింధు జలాలు విడుదల చేయకుండా చర్యలు చేపట్టి దాయాదిని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తోంది భారత్.
తాజాగా బాగ్లిహార్ డ్యామ్ నుంచి పాకిస్తాన్‌కు నీటి ప్రవాహాన్ని నిలిపివేశారు. కిషన్‌గాంగ్ ప్రాజెక్టుపై పాకిస్తాన్ నుండి ముందు నుంచే విమర్శలను ఎదుర్కొంటున్నాం. పాకిస్తాన్ ముందుగా బాగ్లిహార్ డ్యామ్ విషయంలో మధ్యవర్తిత్వం చేయాలని వరల్డ్ బ్యాంకును కోరింది. అయితే కిషన్‌గాంగ్ ప్రాజెక్ట్ రాజకీయ, చట్టపరమైన అంశాలతో కూడుకుని ఉంది. ముఖ్యంగా జీలం ఉపనది అయిన నీలం నదిపై దాని ప్రభావం చూపునుంది.సింధు జలాల విషయంలో భారతదేశం చేసిన చర్యకు పాకిస్తాన్ తీవ్రంగా స్పందించింది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ శుక్రవారం మాట్లాడుతూ.. సింధు నదిపై %×ఔ% ఉల్లంఘనగా పరిగణించే ఏదైనా నిర్మాణానికి తాము ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. జియో న్యూస్‌తో ఆసిఫ్ మాట్లాడుతూ.. ఖచ్చితంగా, భారత్ ఏదైనా నిర్మాణాన్ని చేపట్టడానికి ప్రయత్నిస్తే, మేం కచ్చితంగా దానిపై దాడి చేస్తాం.” అని వార్నింగ్ ఇచ్చారు. భారత్ చేసే అలాంటి చర్యలను “ఆక్రమణ”గా ఆయన అభివర్ణించారు.



మిగతా 2 లో..

TELANGANA VANI TELUGU DAILY తెలంగాణ వాణి తెలుగు దినపత్రిక The Voice of Telangana

సోమవారం 05 మే 2025

## మామిడి పండ్లు కాదు.. కాలకూట విషం!

(మొదటి పేజీ తరువాయి..)

లోగుట్టును పట్టించుకునే అధికారులు లేక ఇక్కడ విషం నింపిన మామిడి పండ్లు ఎగుమతవుతూ, మార్కెట్ లోకి పోటెత్తుతున్నాయి. కాల్షియం కార్బైడ్ ఎంత విషమంటే.. సరిగ్గా హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీకో వెళ్లేందుకు సిద్ధం చేసే కాటన్ లో వీటిని వేసి పెడతారు. ఒకవేళ అవి సమయానికి రీచ్ కాక.. ఓ రెండురోజులు ఆలస్యమైతే ఆ పండ్లన్నీ పనికిరానంతగా కుళ్లిపోతాయి.

అలాంటిది ఆ కార్బైడ్ వేసిన నీళ్లల్లో వేసి మాగబెట్టిన పండ్లు తింటే ఎలాంటి రోగాలు వస్తాయో అర్థం చేసుకోవచ్చు. ఈ విషయంపై కొందరు సామాజిక కార్యకర్తలు ఇప్పటికీ ఫైట్ చేస్తుండగా.. మరోవైపు వైద్యులు కాల్షియం కార్బైడ్ వల్ల క్యాన్సర్ వంటి రోగాలు రావడంతో పాటు.. కిడ్నీలపైనా ఎఫెక్ట్ చూపిస్తుందంటున్నారు. కార్బైడ్ విషంతో మామిడిని మాగబెట్టే ఫల ప్రక్రియపై హైకోర్ట్ 2015లోనే సీరియస్ అయింది. ఫుడ్ సేఫ్టీ అధికారులను నియమించాలని అక్షింతలు వేసింది. అయినా, పరిస్థితులు మారలేదు సరికదా.. ఇప్పుడైతే ఆ ఫుడ్ సేఫ్టీ అధికారుల జాడ పత్తానే లేకుండా పోయింది. ఆర్గానిక్ పద్ధతుల్లో పంటలు, తోటలు పండించేందుకు మళ్లీ చాలామంది మొగ్గు చూపుతున్న క్రమంలో ఇంకా జగిత్యాల మార్కెట్ లో మాత్రం రసాయనాలతో పండ్లను మాగబెట్టే పద్ధతులు కొనసాగుతుండటంపై పెద్ద రచ్చే జరుగుతోంది. ఇతర దేశాల్లో కార్బైడ్ కలిపిన పండ్లను మార్కెట్ లోకి తీసుకుని వస్తే అంతే సంగతులన్నంత నిషేధం కొనసాగుతోంది. మార్కెట్లలో యదేచ్ఛంగా కార్బైడ్ వాడకం కొనసాగుతోంది. వాయిస్. కెమికల్ ఆధారంగా మామిడి నీ మాగ పెడుతున్నారని వినియోగదారులు చెబుతున్నారు. ఇలాంటి మామిడి తింటే అనారోగ్యానికి గురవుతున్నామని అంటున్నారు.నాణ్యమైన మామిడి పండ్లు లభించడం లేదని అంటున్నారు.

## నక్సల్స్ తో మాటల్లేవు

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ కులగణనతో తెలంగాణలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. బీసీల జనాభాను తగ్గించి చూపారు. కనుక కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు.

కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ప్రజలు నమ్మడం లేదు

6 గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. పాస్ పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే. ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలంటూ పోటీ పడుతున్నాయి. కానీ నక్సల్స్ తో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్' అని బండి సంజయ్ స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అన్ని రంగాల్లో న్యాయం జరిగేలా చూసేందుకు కేంద్రం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## ప్రధాని మోదీతో ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ..

(మొదటి పేజీ తరువాయి..)

చౌహాన్, 3 సేవా అధినేతలు పాల్గొన్నారు.

త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన కేంద్రం

దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాం బైసనర్ లోయలో ఉగ్రదాడి తర్వాత క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ (%జుూా%) సమావేశం జరిగింది. %జజూ%కు బ్రీఫింగ్‌లో పహల్గాం ఉగ్రదాడికి సరిహద్దు బయట సంబంధాలు బయటపడ్డాయి. ఉగ్రవాదాన్ని పూర్తి స్థాయిలో అణిచివేయడానికి భారతదేశం తీసుకుంటున్న నిర్ణయాలు పాకిస్తాన్ లో ఆందోళన పెంచుతున్నాయి. ఉగ్రవాదులు ప్లాన్ ప్రకారం దాడి చేశారని నివేదికలు చెబుతున్నాయి. పహల్గాంలో ఉగ్రదాడికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవడానికి భారత దేశ త్రివిధ దళాలకు ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. భారత బలగాలు దీనిపై నిర్ణయం తీసుకుని తమ ప్లాన్ ఆచరణలోకి తెస్తాయని ఇటీవల బిహార్ పర్యటనలో ప్రధాని మోదీ పేర్కొన్నారు.

తీవ్రవాదులను ప్రోత్సహిస్తున్న.. వారికి ఆర్థిక సహకారం అందిస్తుందన్న పాకిస్తాన్ కు తమ ఉద్దేశాన్ని తెలిపేందుకు భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. తాజాగా పాక్ ఓడలు భారత ఓడరేవుల్లో నిలపకుండా నిషేధం విధించింది. పాక్ నుంచి భారత్‌కు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎలాంటి వస్తువులు దిగుమతి చేసుకోకండా కేంద్రం నిషేధించింది. పాక్ నుంచి భారత్ కు కార్గో సర్వీస్, ఎయిర్ సర్వీసెస్ సేవలను నిలిపివేశారు. సింధు జలాల ఒప్పందాన్ని కొన్ని రోజుల కిందట నిషేధించింది. పాక్ పౌరులకు భారత్ అన్ని రకాల వీసాలను రద్దు చేయడంతో పాటు వారిని తిరిగి పాక్ పంపించేసింది. వాఘా, అట్టారీ సరిహద్దును సైతం భారత్ మూసివేసి పాక్ పై ఉక్కుపాదం మోపుతోంది.

పాకిస్తాన్ రష్యా దౌత్యవేత్త ముహమ్మద్ ఖాలిద్ జమాలి ఇటీవల ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తమపై భారత్ దాడికి పాల్పడితే మాత్నం.. భారతదేశంపై అణుబాంబు దాడి చేస్తామని హెచ్చరించారు.

## మిస్ వరల్డ్ ఏర్పాట్లను సమీక్షించేందుకు హైదరాబాద్‌కు వచ్చిన మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈవో జూలియా మోర్లి

(మొదటి పేజీ తరువాయి..)

ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ ఈవెంట్ తో సత్తా చాటాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ప్రపంచ దేశాలన్ని హైదరాబాద్ వైపు చూసే రోజు దగ్గర్లో ఉంది. ఈ ఏడాది మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీంతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ రాజధాని హైదరాబాద్ ఆతిథ్యం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటేందుకు ఇదే అరుదైన అవకాశమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

ఈ మే నెలలో 4 వారాల పాటు జరిగే ఈ పోటీల గ్రాండ్ ఫినాలేనతో పటు ప్రారంభ, ముగింపు వేడుకలు సైతం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో జరిగే అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు రాష్ట్రం స్వాగతం పలకబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు ప్రారంభం కానుండగా మే 31న గ్రాండ్ ఫినాలే జరగనుంది.

పర్యాటక రంగంపై తెలంగాణ సర్కార్ ఫోకస్, ఇదే మంచి ఛాన్స్

గతంలో న్యూఢిల్లీ, ముంబైలో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించారు. ముంబై 71వ ఎడిషన్ లో భాగస్వామి అయింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న నగరమైన హైదరాబాద్ ఇదివరకే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికగా మారింది. ఐటీ, ఫార్మాసూటికల్ సహా పలు రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ అవకాశం రావడం గొప్ప విషయమే. తెలంగాణను పర్యాటక రంగంలో, బ్యూటీ రంగంలో ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తెలంగాణ జరూర్ ఆనే నినాదంతో టూరిజం శాఖ ప్రపంచ వ్యాప్తంగా ఈ వేడుకలకు సంబంధించి ఇదివరకే ఆహ్వానాలు పంపింది. గొప్ప చేనేత వారసత్వం, అరుదైన వంటకాలు, అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు, విభిన్నమైన కళా వారతస్వమున్న రాష్ట్రం తెలంగాణలో మిస్ వరల్డ్ ఈవెంట్ నిర్వహణను మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ స్వాగతించారు. ఈ విషయాన్ని, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శిగా ఉన్న సమయంలో స్మితా సబర్వాల్ అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

## పాక్‌కు జల సంక్షోభం!

"ఆక్రమణ అంటే కేవలం తుపాకులు లేదా బుల్లెట్లు వదలడం మాత్రమే కాదు. చాలా రూపాల్లో దాన్ని చేయవచ్చు. అందులో ఒకటి నీటిని అడ్డుకోవడం లేదా దారి మళ్లించడం. దాని వల్ల మరో ప్రాంతంలో దాహం సమస్య తలెత్తి ప్రజల మరణాలకు దారితీయవచ్చు" అని ఆసిఫ్ అన్నారు. భారత్ ఏదైనా నిర్మించాలని చూస్తే, పాకిస్తాన్ ఆ నిర్మాణాన్ని ధ్వంసం చేస్తుందని గుర్తంచకోవాలన్నారు.ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్‌లోని ఒక నివేదిక ప్రకారం.. భారతదేశం ఏకపక్షంగా నీటిని నిలిపివేయడంపై అధికారికంగా దౌత్య నోటీసు జారీ చేయాలని పాకిస్తాన్ భావిస్తోంది. భారతదేశ విదేశాంగ, న్యాయ, జల వనరుల మంత్రిత్వ శాఖల మధ్య సంప్రదింపుల తరువాత ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

# భారత న్యూస్ ఛానెల్ డిబేట్స్‌లో పాకిస్తాన్ వారిపై నిషేధం, కీలక ప్రకటన విడుదల

NBDA NEWS BROADCASTERS & DIGITAL ASSOCIATION

న్యూఢిల్లీ: జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడి తరువాత పాకిస్తాన్ మీడియా భారత్ గురించి, కేంద్ర ప్రభుత్వం గురించి తమకు ఇష్టం వచ్చినట్లు అసత్యాలు ప్రచారం చేస్తోంది. మరోవైపు కొందరు ప్యానెల్ మెంబర్లు సైతం భారత న్యూస్ డిబేట్స్‌లో పాక్ అనుకూల కామెంట్లు చేయడాన్ని న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్ అండ్ డిజిటల్ అసోసియేషన్ గుర్తించింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ నుంచి ఎలాంటి ప్యానెల్ మెంబర్లు మన దేశంలో నిర్వహించే న్యూస్ డిబెట్స్‌కు ఆహ్వానించకుండా నిషేధం విధిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

పాక్ స్పీకర్లు, ప్యానలిస్టులపై నిషేధం

పాకిస్తాన్ నుంచి మన దేశానికి వచ్చి, భారతదేశానికి వ్యతిరేకంగా న్యూస్ డిబేట్స్ లో తప్పుడు ప్రచారం చేసే వారిని ఆహ్వానించకూడదని న్యూస్ ఛానల్స్‌కు సమాచార %ం% ప్రసార మంత్రిత్వ శాఖ సూచించింది. %చీదీణూ% ఎడిటర్లు తమ కార్యక్రమాల్లో పాకిస్తాన్ నుండి ఎలాంటి ప్యానెలిస్టులు, స్పీకర్లు, వ్యాఖ్యాతలను ఆహ్వానించకుండా ఉండాలని సూచించారు. పాక్ నుంచి వచ్చి కొందరు స్వేచ్ఛగా భారత్‌కు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటం మన సౌర్వభౌమత్వాన్ని దెబ్బతీయడమేనని భావిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు.

భారత సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేలా కామెంట్స్

పాక్ నుంచి వచ్చే వ్యాఖ్యాతలు, ప్యానలిస్టులు మన దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను దెబ్బతిసేలా కామెంట్లు చేస్తున్నారని గుర్తించాం. ఇకనుంచి అలా జరగకుండా ఉండాలంటే భారత న్యూస్ ఛానెల్స్ చర్చ కార్యక్రమాల్లో పాకిస్తాన్ నుంచి ఎవర్నీ ఆహ్వానించకుండా నిషేధం విధించారు. ఈ మేరకు న్యూస్ ఛానల్ ఎడిటర్స్, ప్యానెల్ స్పీకర్లు. తమ సంపాదకీయ విచక్షణను ఉపయోగించాలని ఎన్‌బీడీఏ సూచించింది. ఈ మేరకు న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్ అండ్ డిజిటల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అన్నీ జోసెఫ్ ఓ ప్రకటన విడుదల చేశారు.

# పహల్గాం దాడి కుట్రదారు పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ మునీరే- సంచలన విషయం బయటపెట్టిన మాజీ సైనికాధికారి





పాకిస్తాన్ మాజీ సైనిక అధికారి ఆదిల్ రాజా సంచలన విషయం బయట పెట్టారు. 'పహల్గామ్ ఉగ్రవాద దాడి వెనుక పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఉన్నారని ఆయన తెలిపారు.

పహల్గామ్‌లో ఉగ్రవాద దాడికి ఆదేశం పాకిస్తాన్ జనరల్ అసిమ్ మునీర్ ఇచ్చారని పాకిస్తాన్ మాజీ ఆర్మీ అధికారి అదిల్ రాజా సంచలన ప్రకటన చేశారు. మునీర్ తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఈ దాడిని చేశాడని అదిల్ రాజా ఆరోపించారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

అదిల్ రాజా సంచలన విషయం బయట పెట్టడం.. పాకిస్తాన్ లోనూ కలకలం రేపుతోంది. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ వ్యవహారం మొదటి నుంచి అనుమ్మాస్పదంగానే ఉంది. పహల్గాం దాడి జరగడానికి వారం రోజుల ముందు ఆయన ఓ సదస్సులో మాట్లాడుతూ.. కశ్మీర్ ప్రజల స్వాతంత్ర్య పోరాటానికి మద్దతుగానే ఉంటామని ప్రకటించారు. ఆయన అలా ప్రకటన చేసిన తరవాత వారం రోజుల్లో దాడి జరిగింది. దీంతో అందరూ ఆయన పనేనని అనుమానించారు. దాడి తర్వాత కూడా మునీర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో మొత్తం కుట్ర దారు ఆయనేనని.. ఉగ్రదాడి వెనుక ఆర్మీ హస్తం ఉందని తేలిపోయిందని అంతర్జాతీయ సమాజానికి క్లారిటీ వచ్చింది. ఓ వైపు ఆఫ్ఘన్ వైపు నుంచి తాలిబన్లు..మరో వైపు బలూచిస్తాన్ లో.. బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ.. పాకిస్తాన్ సైన్యాన్ని ఊచకోత కోస్తున్న సమయంలో ఆయన ఎందుకు ఇలాంటి కుట్ర చేశారన్నది ఎవరికీ అర్థం కాని విషయంగా మారింది. భారత్ పై దాడి చేస్తే.. ఉగ్రదాడులు చేస్తే ప్రతి దాడి ఖాయమని మునీర్ కు తెలియకుండా ఉండదు. తియనా ఆయన దాడి చేశారు. దీనికి కారణాలేమిటన్నది పాకిస్తాన్ లో చర్చనీయాంశమయింది.

ప్రస్తుత ఆర్మీ చీఫ్ మునీర్.. పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు ముషారఫ్ కంటే ప్రమాదకమైన వ్యక్తి అని పాకస్తాన్ లో చర్చ జరుగుతోంది. ఆయన ప్రస్తుత ప్రభుత్వాన్ని కూలదోసి మళ్లీ ఆర్మీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నారని అంటున్నారు. గతంలో ఇమ్రాన్ ప్రధానిగా ఉన్న సమయంలో కూడా ఆయన కుట్రలు చేశారు. ఇమ్రాన్ పై అవినీతి ఆరోపణలు రావడానికి మునీరే ప్రధాన కారణం. అప్పట్లో ఇమ్రాన్ కు ఆర్మీ సపోర్టు ఉండేది.. రాను రాను మునీర్ ఇమ్రాన్ ను టార్చర్ పెట్టారు. చివరికి ఆయన పదవి పోయింది. ప్రస్తుత ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నట్లుగా కనిపిస్తున్నారు కానీ.. ఆయన దృష్టి అంతా.. అల్లకల్లోలంరేపి అయినా దేశాన్ని చేతుల్లోకి తీసుకోవాలన్న లక్ష్యం ఉందని అంటున్నారు.

# భారత్ %-% పాక్ మధ్య ఉద్రిక్తతలు.. రష్యా స్టేట్‌మెంట్ ఏంటంటే..?



పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత విదేశాంగ మంత్రి జైశంకర్, రష్యా విదేశాంగ మంత్రి లావ్రోవ్ మధ్య చర్చలు జరిగాయి. భారత్-పాకిస్తాన్ విభేదాలను ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవాలని రష్యా కోరింది. భారత్ పాకిస్తాన్‌పై ఆంక్షలు విధించింది, దిగుమతులు, పోస్టల్ సేవలు నిలిపి వేసింది.

భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలు.. రష్యా స్టేట్‌మెంట్ ఏంటంటే..?

పహల్గామ్ ఉగ్రవాద దాడిపై భాతర విదేశాంగ మంత్రి జైశంకర్ శుక్రవారం, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో చర్చించారు. భారత్, పాకిస్తాన్ తమ విభేదాలను రాజకీయ, దౌత్య మార్గాల ద్వారా ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవాలని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ కోరారు. భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడిన లావ్‌రోవ్.. భారత్, రష్యా మధ్య ద్వైపాక్షిక సంబంధాల గురించి, జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాక్ మధ్య ఏర్పడిన ఉద్రిక్తతలపై సుదీర్ఘంగా చర్చించారు.

"పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత రష్యా-భారత్ సహకారం, భారత-పాకిస్తాన్ సంబంధాల గురించి వారు చర్చించారు. 1972 సిమ్లా ఒప్పందం, 1999 లాహెూర్ డిక్లరేషన్ నిబంధనల ప్రకారం రాజకీయ, దౌత్య మార్గాల ద్వారా భారత్, పాక్ మధ్య విభేదాలను ద్వైపాక్షిక ప్రాతిపదికన పరిష్కరించుకోవాలని సెర్గీ లావ్రోవ్ పిలుపునిచ్చారు" ఈ విషయాన్ని రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కాగా పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు చర్యలు తీసుకుంది. అలాగే ఉగ్రవాదులను, వారి వెనుక ఉన్న వారిని కఠినంగా శిక్షిస్తామని కూడా ప్రధాని మోదీ హెచ్చరించారు. ఈ క్రమంలోనే తాజాగా పాకిస్థాన్ నుంచి దిగుమతులను భారత్ నిషేధించింది. పాకిస్తాన్ నౌకల ప్రవేశాన్ని నిషేధించింది, పోస్టల్ సేవలను నిలిపివేసింది. పాకిస్తాన్ నుండి ఉద్భవించే లేదా దాని గుండా వెళ్ళే వస్తువుల దిగుమతిపై భారతదేశం శనివారం నిషేధం విధించింది. మెయిల్, పార్శిళ్ల మార్పిడిని నిలిపివేసింది.

## ఎయిర్ పోర్ట్‌పై క్షిపణి దాడి..

### విమానాల రాకపోకలు నిలిపివేసిన ఎయిర్ ఇండియా!

బెన్ గురియన్ విమానాశ్రయంపై జరిగిన క్షిపణి దాడి తరువాత, ఎయిర్ ఇండియా ఢిల్లీ నుండి టెల్ అవీవ్‌కు వెళ్లే విమానాలను రెండు రోజులపాటు నిలిపివేసింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. ఢిల్లీ నుండి బయలుదేరిన ఒక విమానాన్ని అబుదాబికి మళ్లించారు.

ఈ ఉదయం బెన్ గురియన్ విమానాశ్రయంలో హౌతీ తిరుగుబాటుదారులు క్షిపణి దాడి చేసిన నేపథ్యంలో ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌కు విమానాలను ఎయిర్ ఇండియా రాబోయే రెండు రోజుల పాటు నిలిపివేసింది. ఈ సంఘటన తర్వాత ఢిల్లీ నుండి టెల్ అవీవ్‌కు వెళ్లే విమానాన్ని అబుదాబికి మళ్లించామని ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటికే టిక్కెట్లు ఉన్నవారికి మినహాయింపు, రీషెడ్యూల్ చేసుకునే అవకాశం కల్పిస్తామని ఎయిర్ ఇండియా హామీ ఇచ్చింది. ప్రయాణీకులు, సిబ్బంది భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది.

"ఈ ఉదయం బెన్ గురియన్ విమానాశ్రయంలో జరిగిన ఒక సంఘటన తర్వాత ఢిల్లీ నుండి టెల్ అవీవ్‌కు మే 4, 2025న బయలుదేరాల్సిన ఎయిర్ ఇండియా విమానం %ూ×%139ని అబుదాబికి మళ్లించారు. విమానం అబుదాబిలో ల్యాండ్ అయింది. త్వరలో ఢిల్లీకి తిరిగి వస్తుంది. మా కస్టమర్లు, సిబ్బంది భద్రతను కోసం మా కార్యకలాపాలు మే 6, 2025 వరకు తక్షణమే నిలిపివేస్తున్నాం. మా సిబ్బంది కస్టమర్లకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో వారికి సహాయం చేస్తున్నారు. మే 3 నుంచి 6 మధ్య చెల్లుబాటు అయ్యే టిక్కెట్లతో మా విమానాలలో బుక్ చేసుకున్న కస్టమర్లకు రీషెడ్యూలింగ్‌పై ఒకేసారి మినహాయింపు లేదా రద్దు కోసం పూర్తి వాపసు అందిస్తాం." అని ఎయిర్ ఇండియా పేర్కొంది.

యెమెన్ నుంచి ప్రయోగించిన క్షిపణి బెన్ గురియన్ విమానాశ్రయం ప్రధాన టెర్మినల్ సమీపంలో పడటంతో నలుగురు గాయపడ్డారు. క్షిపణి దాడితో విమానాశ్రయంలో కార్యకలాపాలు కొద్దిసేపు నిలిచిపోయాయి. హౌతీ సైనిక ప్రతినిధి యాహ్యా సారీ మాట్లాడుతూ.. బెన్ గురియన్ విమానాశ్రయం ఇకపై విమాన ప్రయాణానికి సురక్షితం కాదు అని అన్నారు. ఆయన ప్రకటన తర్వాత, క్షిపణి దాడిపై ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ స్పందిస్తూ.. ఈ దాడికి 7 రెట్లు ప్రతిదాడి చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్ దాడులతో దాడులకు పాల్పడుతున్న ఇరాన్ మద్దతుగల హౌతీ తిరుగుబాటుదారులు, పాలస్తీనియన్లకు సంఘీభావం ప్రకటించారు.

తెలంగాణ వాణి

సోమవారం 05 మే 2025

# హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- మావోయిస్టులతో మాటల్లేవు,మాట్లాడుకోవడాల్లేవ్.
- చర్చల ప్రసక్తే లేదు.తుపాకీ వీడాల్సిందే.
- నక్సల్స్ లొంగిపోవాల్సిందే.వైఖరి మార్చుకోవాల్సిందే.
- మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్ పాలకులు.
- రేవంత్ రెడ్డి సర్కార్ కు మావోయిస్టులపై నిషేధం ఎత్తివేసే దమ్ముందా?.
- బీసీల జనాభాను తగ్గించి చూపారు.
- కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు.
- రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి.
- కరీంనగర్ లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.



**కరీంనగర్ బ్యూరో మే 04 (తెలంగాణ వాణి)** "మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్. నిషేధిత సంస్థతో చర్చల ప్రసక్తే లేదు... వాళ్లు తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వాళ్ల ప్రవర్తన మార్చుకోవాల్సిందే."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మావోయిస్టు సమస్యను సామాజిక కోణంతో చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆపరేషన్ కగార్ ను ఆపాలంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. "తుపాకులు చేతపట్టి అమాయక ప్రజలను, గిరిజనులను కాల్చి చంపడాన్ని సామాజిక కోణంతో చూడాలనడం ఏం పద్ధతి. బాంబులు (క్లైమోర్ మైన్స్) అమర్చి పోలీసులను తునాతునలు చేసి చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలా? అసలు మావోయిస్టులపై నిషేధం విధించిందే కాంగ్రెస్ పాలకులు కదా? ఇప్పుడు సామాజిక కోణం, చర్చలంటూ సన్నాయి నొక్కులు నొక్కడమేంది? ఎంతో మంది ప్రజలను, గిరిజనులను, పోలీసులను కాల్చి చంపినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా?"అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మావోయిస్టులపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని సవాల్ విసిరారు. కరీంనగర్ లోని కొత్తపల్లిలో ఆదివారం ఉదయం హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు.ఆపరేషన్ కగార్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విడ్డూరం. నక్సల్స్ సమస్యను సామాజిక కోణంతో చూస్తున్నామని చెప్పడమేంది? ఇదెక్కడి పద్దతి? మావోయిస్టుల చేతిలో తుపాకులున్నాయి. గిరిజనులను, అమాయకులను కాల్చి చంపుతున్నారు. బాంబులు పెట్టి పోలీసులను చంపుతున్నారు. ఇంత జరుగుతుంటే సామాజిక కోణంతో చూడాలని చెప్పడమేంది? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలే కదా మావోయిస్టులను నిషేధించింది. కానీ ఇప్పుడు మళ్లీ ఆ కాంగ్రెస్ నాయకులే నక్సల్స్ తో చర్చలు జరపాలని చెప్పడం వాళ్ల ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా? "అసలు ఇక్కడ మావోయిస్టులపై నిషేధం ఉంది కదా? నిషేధం విధించింది ఇక్కడి పాలకులే కదా. మరి



మావోయిస్టులపై నిషేధం తొలగించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? సమాధానం చెప్పాలి. నిషేధం తొలగించకుండా, తుపాకీతో పట్టుకుని అమాయకులను కాల్చి చంపుతున్నోళ్లతోని చర్చలేంది? గిరిజనుల చేతిలో తుపాకులుండవ్ కదా? వాళ్లు ఎవరినీ చంపరు. వాళ్లు మనుషులను చంపడానికి బాంబులు పెట్టరు. అవన్నీ చేసేది మావోయిస్టులే. ఆ నిషేధిత సంస్థతో ప్రభుత్వం ఎట్లా చర్చలు జరుపుతుంది?.కేసీఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వస్తడు. మళ్లా కనబడడు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి పోటీ పడి నక్సల్స్ గురించి మాట్లాడుతున్నరు. మహాముత్తారంలో ఎస్ఐ భార్య శ్రీమంతం చేసుకునే సమయంలో బాంబులు పెట్టి నక్సల్స్ ఆ ఎస్ఐని చంపేశారు. అప్పుడే కానిస్టేబుల్ ను చంపేశారు. దూరదర్శన్ జర్నలిస్టును చంపేశారు. బీజేపీ నాయకులు సామ జగన్మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, రామన్నగోపన్నలను చంపేశారు. అంతెందుకు మీ కాంగ్రెస్ నాయకులను ఎంతో మంది చంపేశారు. శ్రీపాదరావు వంటి అజాత శత్రువును కూడా నక్సల్స్ చంపేశారు. కేసీఆర్ టీడీపీలో ఉండగా ఆ పార్టీ నాయకులను ఎంతోమందిని చంపేశారు. అప్పుడెందుకు మీరు మాట్లాడలేదు. బాంబులు అమర్చి పోలీసులను తునాతునకలు చేసి నక్సల్స్ చంపుతుంటే రేవంత్ రెడ్డి, కేసీఆర్ సమర్ధిస్తారా?... గిరిజనులను, అమాయక ప్రజలను ఇన్ ఫార్మర్ల పేరుతో కాల్చి చంపుతుంటే సమర్ధిస్తారా? సమాధానం చెప్పాలి. మేం మాత్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదు. తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వారి వైఖరి మారాల్సిందే. వాళ్లతో చర్చలు జరిపే సందర్భమే రాదు.పాకిస్తాన్ పౌరులను తిరిగి పంపే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. దేశమంతా ఈ విషయంపై సీరియస్ గా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం సరికాదు. ఇప్పటికీ చాలా మంది పాస్ పోర్టు, వీసాల్లేకుండా ఇక్కడ నివసిస్తున్నట్లు సమాచారముంది. రోహింగ్యాలు చాలా మంది ఇక్కడే నివసిస్తున్నారు. రోహింగ్యాలపై వైఖరిని తెలియజేయాలి. దీనిని శాంతిభద్రతల సమస్యగా చూడాలే తప్ప మతం కోణంతో, రాజకీయ లబ్ది కోణంతో చూస్తే హైదరాబాద్ టెర్రరిస్టులకు అడ్డాగా మారే ప్రమాదముందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు.కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి వారం రోజులైంది. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని బుకాయిస్తూ వచ్చారు. మరి నివేదిక వచ్చి వారం దాటింది. చర్యలెందుకు తీసుకోవడం లేదు. ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. ప్రజలను మభ్యపెట్టడానికి డ్రామాలాడుతున్నయ్. అవినీతికి పాల్పడ్డ బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ కాపాడుతోంది. 6 గ్యారంటీల వైఫల్యాలపై మాట్లాడకుండా బీఆర్ఎస్ కాంగ్రెస్ ను కాపాడుతోంది. ఇప్పుడు ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతూ ప్రజా సమస్యలను, 6 గ్యారంటీలను దారి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నాయి. కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. ఎందుకంటే కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. 52 శాతం జనాభా ఉన్న బీసీలను 46 శాతంగా చూపారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేస్తున్నామని చెప్పి...అందులో నుండి 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కేటాయించారు. నిజానికి కాంగ్రెస్ బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తానంటోంది. అయినా ఇప్పటికే మోదీ ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోంది. ఇక కాంగ్రెస్ చేసిందేముంది? బీసీల జనాభాను తగ్గించి చూపారు. అందుకే కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు అని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి



**జగిత్యాల: మే 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)** జగిత్యాల రూరల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గర్వంద తిరుపతి గౌడ్ సతీమణి రాజేశ్వరి అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మృతికి సంతాపం వెలిబుచ్చి ఆమెకు గల అనారోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అభిమానులు ఉన్నారు

కింది ఫ్లోర్ లో డబుల్ బెడ్రూమ్ ఇప్పించండి సారు.

## సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంజయ్...



**జగిత్యాల: మే 4 (తెలంగాణ వాణి ప్రతినిధి )** జగిత్యాల పట్టణానికి చెందిన ఓ దివ్యాంగుడికి ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్రూమ్ ఇల్లు రెండవ ఫ్లోర్ లో రాగా, సదరు దివ్యాంగుడు ఆదివారం దివ్యాంగ సంఘ నాయకుడు అస్గర్ మహమ్మద్ ఖాన్ తో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ ను కలిశారు. దీంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి మంజూరైన ఇంటిని కింది ఫ్లోర్ కి మార్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా దివ్యాంగ సంఘ నాయకుడు అస్గర్ మహమ్మద్ ఖాన్ ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్రూమ్ ల్లో ఎవరైనా దివ్యాంగులకు మొదటి, రెండవ ఫ్లోర్ లో ఇల్లు వస్తే వారికి కింది ఫ్లోర్ మార్చడానికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సానుకూలంగా ఉన్నారని తెలిపారు.

## ఉరుములు మెరుపులతో కూడిన గాలివాన

**కొనుగోలు కేంద్రాలల్లో తడిసిన వరి ధాన్యం**

**ఒక్కసారిగా చల్లబడ్డ వాతావరణం ఊపిరి పీల్చుకున్న మండల ప్రజలు**



**చిగురుమామిడి మే 04 ( తెలంగాణ వాణి విలేఖరి )**

కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం, ఇందుర్తి, రేకొండ, బొమ్మనపల్లి,సుందరగిరి, చిన్న మల్కనూర్ ఒగాలాపూర్, గ్రామాలలో, ఉరుములు మెరుపులతో కూడిన గాలి వాన, ఎండలు విపరీతంగా కొట్టడంతో ,ఉక్కపోసి,ప్రజలు ఉక్కిరి బిక్కిరైనారు, గ్రామాలలో వర్షం కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బీభత్సమైన గాలివీయడంతో చిన్న ములుకనూర్ గ్రామంలో రోడ్డుపై విద్యుత్ స్తంభం విరిగిపడడం తో , విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినది,ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న గ్రామస్తులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరైన తాటిపత్రి లేక ధాన్యం తడవడంతో లబోదిబోమన్న రైతులు, మామిడికాయలు నేల రాలడంతో మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతినీ ,పలువురు పరమార్శ...



**అనారోగ్యంతో తిరుపతి తండ్రి నారాయణ గౌడ్ మృతి...**

**చిగురుమామిడి మే 04 ( తెలంగాణ వాణి విలేఖరి )** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,:మండలంలోని చిన్న మూల్కనూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్ తండ్రి బుర్ర నారాయణ గౌడ్(90) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం పలువురు పరామర్శించారు.ఈ సందర్భంగా నారాయణ గౌడ్ మృతికి గల కారణాలను వారి కుమారులైన బుర్ర రంగయ్య,బుర్ర తిరుపతి, బుర్ర శ్రీహరి లను అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు. అందరితో కలివిడిగా ఉంటూ కుటుంబం ఎదుగుదల కోసం, సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేసిన నారాయణ గౌడ్ మృతి చాలా బాధాకరమన్నారు.నారాయణ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఈ కార్యక్రమంలో పింగిలి రాజిరెడ్డి, పింగిలి సంపత్ రెడ్డి,బుర్ర రాజయ్య,బుర్ర శ్రీను,అనగోని ఆంజనేయులు,చిలువేరి మల్లేశం, రాజయ్య కనకయ్య మల్లయ్య తదితరులు ఉన్నారు.


## భక్తాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ

**అధ్యక్షులుగా రాయిచెట్టి చంద్రయ్య ప్రధాన కార్యదర్శిగా భాష పోయిన లింగయ్య**



**సైదాపూర్:మే 4 (తెలంగాణ వాణి విలేకరి )** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో భక్తాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ నూతన పాలకవర్గం ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు రాయిశెట్టి చంద్రయ్య మాట్లాడుతూ భక్తాంజనేయ దేవాలయ అభివృద్ధి కమిటీ లో భాగంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు దేవాలయ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తాను అని తెలిపారు గ్రామ సమస్యల మీద భక్తాంజనేయ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి పదములు ఉంచుతాము అని పాడి పంటలు రైతులు వెంకటేశ్వర పల్లి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలి అని భక్తాంజనేయ స్వామి ప్రార్థించామని తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి నూతన కమిటీ అధ్యక్షులుగా రాయిశెట్టి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా భాష బోయిన లింగయ్య, ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి శ్రీనివాస్, కొండి తిరుపతి ,సహాయ కార్యదర్శిగా గుర్రం కుమారస్వామి ,కోశాధికారిగా గంగిశెట్టి శ్రీకాంత్, పాలకవర్గ సభ్యులుగా భత్తుల జయపాల్, గాజరవేని మల్లయ్య,రాయిశెట్టి రఘుపతి, దొంత ధర్మయ్య, వేముల శ్రీకాంత్, సోతుకు రవీందర్,బొడిగ ఆనంద్, బొడిగ సంజీవ్, రాయి శెట్టి ఐలయ్య,తాళ్ల చంద్రమౌళి, ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై కమిటీని ఎన్నుకున్నందుకు పాలకవర్గం తరపున కృతజ్ఞతలు వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో జరిగే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేస్తామని దేవాలయాన్ని అభివృద్ధి పరచడంలో బాగస్వాములు ఆవుతామని తెలిపారు

## శ్రీ శ్రీ శ్రీ దుర్గా భవాని జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మాజీ మంత్రి డా ఏ. చంద్రశేఖర్



**జహీరాబాద్/కొహిర్:మే04(తెలంగాణ వాణి ప్రతినిధి)** కొహిర్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన మహిమాన్విత మన్య ప్రజల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ దుర్గా భవాని జాతర మహోత్సవంలో పాల్గొనడం జరిగింది.అనంతరం ఆలయ అర్చకులు అతిథులను స్వాగతిస్తూ, ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉజ్వల్ రెడ్డి,మాజీ ఇండస్ట్రియల్ చైర్మన్ మహమ్మద్ తన్వీర్,మండల అధ్యక్షులురామలింగారెడ్డి,హన్మంతరావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మల్లన్న పాటిల్, శుక్లవర్ధన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు అంజయ్య, సాయిలు, దశరథ్, అరుణ్ తథితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అడ్లూరి

**ధర్మారం: మే04 (తెలంగాణ వాణి విలేకరి)**

సోమవారం రోజున ధర్మారం మండల కేంద్రంలోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క పాల్గొని తెనుగువాడ నుండి ఎండపెల్లి ఎక్స్ రోడ్డు వరకు బీటీ రోడ్ నిర్మాణానికి 3కోట్ల 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో సోమవారం సాయంత్రం విప్ లక్ష్మణ్ కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు చేశారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ ఎల్ రూప్లనాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోగాల తిరుపతి, నాయకులు కొడారి హనుమయ్య, చింతల ప్రదీప్ రెడ్డి, కొత్త నరసింహులు, ఏఎంసీ డైరెక్టర్లు కాంపల్లి రాజేశం, ఈదుల శ్రీనివాస్,ఓరెం చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను సర్వే చేసిన ఎమ్మార్వో.

**అంతర్గాం ఎమ్మార్వో తూము రవీందర్ పటేల్.**



**రామగుండం: మే, 4 (తెలంగాణ వాణి విలేకరి)** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు, టి టి ఎస్ అంతర్గం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా అర్హులైన ఎంపికలో భాగంగా గ్రామాలలో ఇంటింటికి వెళ్లి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్న అంతర్గాం తాహిశీల్దార్ ,మురుమూరు గ్రామ స్పెషల్ ఆఫీసర్ తూము రవీందర్ పటేల్. ఈ సందర్భంగా రవీందర్ పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో భాగంగా గ్రామంలో సర్వే నిర్వహించి వారి ఇంటి వద్దకు వెళ్లి పూర్తి వివరాలను అడిగి తెలుసుకుని అర్హులైన వారిని జాబితాను నమోదు చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తాహీశీల్దార్ తూము రవీందర్ పటేల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ కమల, కమిటీ సభ్యులు గొర్రె చందు, కిసరి విజయ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనసముద్రం పత్రికా విలేఖరి పల్లె సతీష్ ప్రియాంకల కుమార్తె రియాన్సీ కి కర్ణ వేదనం



**ఆశీర్వదించిన పత్రిక విలేకరులు**

**హుజురాబాద్ మే 4 తెలంగాణ వాణి రూరల్ విలేఖరి**

స్థానిక హుజురాబాద్ జన సముద్రం పత్రిక రిపోర్టర్ పల్లె సతీష్ ప్రియాంకల కుమార్తె రియాన్షి కర్ణ వేదనం సందర్భంగా బీసీ నాయకులు చందుపట్ల జనార్ధన్ పత్రికా విలేకరులు జడల మహేష్ సందేల వెంకన్న ముషం రమేష్ సబ్బని వెంకటస్వామి సురేష్ ఇప్ప నరేష్ ఇప్పకాయల సాగర్ వంశీ పోగు సమ్మయ్య తదితరులు హాజరై వారి కుమార్తెను ఆశీర్వదించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి కుమార్తె ఆయురారోగ్యములతో వర్ధిల్లి ఉన్నత చదువులు చదివి అందరి మెప్పును పొంది బంగారు భవిష్యత్తుతో తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకొని వచ్చేటట్లు ఆ భగవంతుడు రియాన్షిని దీవించాలని ఆకాంక్షించారు

## మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సంగారెడ్డి :మే 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



సంగారెడ్డి, జిల్లా పెద్దాపూర్ సమీపంలో ముంబై నేషనల్ హైవేపై లారీ బోల్తాపడిరెండు కార్లు ధ్వంసం అయ్యాయి ,ఇదే సమయంలో జహీరాబాద్ పర్యటనకు వెళ్తున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.ఆ ప్రమాదాన్ని చూసి చలించిపోయి వెంటనే కారు దిగి ప్రమాద ఘటన వద్దకు చేరుకొని, స్థానికులు, వెంట ఉన్న సిబ్బంది, నాయకుల సహాయంతో బాధితులను కారు నుండి వెలికి తీసేసిన హరీష్ రావు,స్వయంగా తన వాహనంలో క్షతగాత్రులను ఎక్కించి, చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు,జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో తన చరవాణిలో మాట్లాడి ప్రమాద పరిస్థితులను వివరించిఅవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ కోరారు.

# "ప్రజాస్వామిక పాలకులకు విజ్ఞత గల రాజనీతి

# అందుకు తగిన యుద్ధనీతి ఉండి తీరాలి"!

## "దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలకుల తీరు మారుతుండాలి!"



భూమండలం మీద రూపుదిద్దుకున్న దేశం అది ఏదైనా కావచ్చు గాక!"దేశం అంటే స్మశానం కాదు!అది పూదోటలా పెంచవలసిన మానవ సమూహాల సమాహారం". విజ్ఞత కలిగిన పాలకులు ఎవరైనా కావచ్చు గాక!,వారు తమ దేశాన్ని శవాల దిబ్బ కానీయరు"!అది ప్రజాస్వామ్య పాలకులకు ఉండవలసిన మౌలిక లక్షణం. నేడు మనం ప్రజలు సంపన్నులుగా, నిరు పేదలుగా విడిపోయి రాజ్యాధికారం కోసం,కలహించుకుంటూ మారణ కాండలకు బలి అవుతున్న కాలంలో జీవిస్తున్నం. కనుకనే,భారతదేశ సంపన్న వర్గాలు,నిరుపేదల మధ్య మొదలైన సంఘర్షణ ప్రభుత్వ సాయుద బలగాలకు, మావోయిస్టు గెరిల్లాలకు మధ్య ప్రత్యక్ష యుద్ధంగా మారి భూతల స్వర్గమైన మన నేల భూతాల దుర్గంగా రూపు దిద్దుకుంటున్నది. ఈ నేపథ్యంలో "కొన్ని కారణాల వల్ల వర్గాలుగా విడిపోయిన మనుషులు నేటి పరిస్థితుల్లో పరస్పరం కొట్టుకుని చచ్చిపోవడం కన్నా,ఇరువర్గాలు మనసువిప్పి మాట్లాడుకుని బ్రతికి తీరాలని శాంతి కాముకులైన వాళ్ళు, మావోయిస్టు గెరిల్లాలకు,దేశ పాలకులకు శాంతిని బ్రతికించండని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామిక వాదులైన బుద్ధి జీవులు శాంతి మార్గాన్నే అనుసరించండని సమాజానికి బోదిస్తుంటరు.

వారి ఆలోచనలను విజ్ఞత గలవాళ్లు ప్రజలైనా, పాలకులైనా వారి బోధనలను అనుసరిస్తుంటరుఆచరించుతుంటరు.ఆచరణలో లోపించిన లోటును వీలైన రీతిలో భర్తీ చేసుకుంటుంటరు.భూమండలం మీద నిర్మితమై ఉన్న ఏ దేశమైనా కావచ్చు గాక!అన్ని దేశాలకు అన్ని వ్యవస్థలు ఉన్నా, లేకపోయినా,ప్రతీ దేశానికి ఒక రాజ్యాంగం,ఒక చట్టసభ,రక్షణ తదితరాలతో కూడిన ఒక కార్యనిర్వాహకవర్గం,ఒక న్యాయవ్యవస్థ తప్పక ఉండి తీరుతుంది.దేశాన్ని ఏలుతున్న రాజకీయ నాయకత్వం ఆ దేశ రాజ్యాంగం ప్రకారమే తమ పరిపాలన కొనసాగించవలసి ఉంటుంది.పాలకులకు ఒక రాజనీతి,దానికి అనుగుణమైన యుద్ధనీతి తప్పని సరిగా ఉండి తీరుతుంది.అదే రీతిలో భారత పాలకులు కూడా,తమ దేశ రాజ్యాంగం ప్రకారమే,తమ పరిపాలన కొనసాగించవలసి ఉంటుంది.అధికారంలో ఉన్న పార్టీ ఏదైనా కావచ్చు గాక!అది చట్టభద్ధంగా తప్ప వ్యక్తుల ఇష్టాయిష్టాలకు అనువైన రీతిలో రాజ్యాంగ విరుద్ధమైన పద్ధతిలో పరిపాలించడం నియమ విరుద్ధం.ప్రస్తుత రాజ్యాంగం తమ ప్రయోజనాలను రక్షించడం లేదని భావించి తిరుగుబాట్లు జరిపే వారు కూడా నిర్ధిష్ట నైతిక విలువలతో కూడిన రాజనీతిని, అందుకు అనుగుణమైన యుద్ధనీతిని అనివార్యంగా కలిగి ఉండవలసి ఉంటుంది. అన్నింటిని మించి జనాభిప్రాయాన్ని గౌరవించవలసిన సుగుణం ఉండి ఉండవలసి ఉంటుంది.ఎవ్వరు వారి పరిధిలో సంబంధిత నియమాలను పాటించవలసి ఉంటుంది.ఎవరైనా సామాజిక ధర్మాలను,నీతి నియమాలను ఉల్లంగించడం అంటే అది అరాచకమే తప్ప,ఆ ధోరణిని ప్రజాస్వామికమైనదిగా భావించలేం.

మన నేల మీద ఆదివాసులతో విలసిళ్ళుతున్న మధ్యభారతం నేడు యుద్ధభూమిని తలపిస్తున్నది. ఒకే తల్లి పిల్లల్ని ఒకర్ని ఇంకొకరు కొట్టిచంపుకుంటూ, మరుభూమిని మరిపిస్తున్న పరిస్థితి నేడు నెలకొన్నది.ఈ మారణకాండ ఆగాలని విజ్ఞప్తి చేసిన పౌర సమాజపు పిలుపును గౌరవించి మావోయిస్టులు చర్చలకు అంగీకరించగా, ప్రభుత్వం మీనమేషాలను లెక్కించడం కాదు.ఒక్కొక్క ప్రాంతాన్ని చుట్టుముట్టి, మట్టుబెట్టే వ్యూహాన్ని మరింత ఉధృతం చేసినట్లు మీడియా తమ దైన రీతిలో చెప్పుకొస్తున్నది. యుద్ధం ముమ్మాటికి ముమ్మాటికి స్మశానాలను మాత్రమే సృష్టిస్తుంది. సృష్టించబడిన ఆ స్మశానాలు,పచ్చటి పైరులను, సిరిసంపదలను, సుందరమైన నిర్మాణాలను ఉత్పత్తి చేయవు.అవి సహజంగానో, అసహజంగానో జీవితాలు ముగిసిపోయిన మనుషుల శవాలను తగలబెట్టిన చితిలో నుండి పోగు పడిన

భూడిద కుప్పలను మాత్రమే ఉత్పత్తి చేస్తుంటవి.కాబట్టి యుద్దాలకు పూనుకుని స్మశానాలను సృష్టించే వాళ్ళను,ప్రకృతి యేనాటికి మానవోత్తములుగా అంగీకరించదు.అందుకే మానవత్వం ఉన్నవాళ్లు నిరంతరం అవాంచనీయమైన యుద్దాలను వ్యతిరేకిస్తుంటరు.శాంతిని మాత్రమే ప్రతిపాదిస్తుంటరు.ఆ కోవకు చెందినదే ప్రస్తుతం రూపు దిద్ధుకున్న శాంతి చర్చల వేదిక.మానవాళి భవిష్యత్తు కోసం అనివార్యమైతే తప్ప,ఈ శాంతి కాముకుల బృందం ఎట్టి పరిస్థితుల్లో యుద్దాన్ని సమర్ధించదు.కానీ యుద్ధం వల్ల లాభపడ దలచిన యుధ్ధోన్మాదులు,ఈ శాంతి కాముకుల ప్రతిపాదనను అంగీకరించక,కుంటి సాకులు చూపుతూ, తప్పించుకుపోవడానికి అవసరమైన దొంగ ధారులు వెదుకుతుంటరు. కుటిల పన్నాగాలతో శాంతి కాముకుల మీద బురద చల్లి వారిపై క్రూరమైన దాడులకు పూనుకుంటరు.

కుట్ర పూరితంగా వారిని నోరు మూయించడానికి ప్రయత్నిస్తుంటరు.వారిని అదుపులో పెట్టడానికి గుంటనక్కల్లా పాలకులపై వత్తిడి పెంచుతుంటరు.అందుకే ధర్మానికి, ప్రజాసంక్షేమానికి కట్టుబడి సత్యాన్ని మాత్రమే మాట్లాడదలచుకున్న సత్య సందులు, సోక్రటిస్,బ్రూనో, చార్వాకులకు వారసులైన,ఈ బుద్ధిజీవులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.

ప్రకృతి కూడా యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నది!గెరిల్లాలు మెట్టబెట్టిన ఒక్కొక్క ప్రాంతాన్ని చుట్టుముట్టి మట్టుబెట్టే ప్రభుత్వ యుద్ధ వ్యూహంలో భాగంగా,కర్రె గుట్టల మీద మావోయిస్టుల పైకి దాడికి దిగిన ప్రభుత్వ సైనికులు ఎండ దెబ్బకు కుప్పకూలుతున్నరని వార్తలు వినవస్తున్నవి.మన దేశం సరిహద్దుల మీద నిలబడి శత్రువు సైన్యాలను తిప్పికొట్టవలసిన యోధులు తమ మాతృభూమి మీద తమలాగే పుట్టిన తమ తోబుట్టువులైన ఆదివాసీల మీద కక్షగట్టినట్లు యుద్దానికి వెళ్లి చంపివేయడానికి ప్రయత్నించి వడ దెబ్బతిని ఒకవేళ తామే మరణించడమంటూ,జరిగితే వారి త్యాగాలు ఎలా పరిగణించబడే అవకాశం ఉంటదని?జరుగుతున్న మారణకాండను తలచుకుంటేనే, మనసు వికలమౌతున్నది,అవసరం లేని దాడుల కోసం తిరిగి వందలాది మంది ప్రభుత్వ సైనికులు వడదెబ్బకు కుప్పకూలుతుంటే,వారి భార్య, బిడ్డల,పరిస్థితిని, ఆదివాసీల



కష్టాలను,తాము చేస్తున్న త్యాగాలను, ఆవిష్కరించబోయే స్వప్నాలను, చర్చల ఆవశ్యకతను, పాలకులతో గతంలో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను ఉటంకిస్తూ, ప్రార్ధించినట్లుగా ప్రభుత్వానికి మావోయిస్టు పార్టీ నేత వ్రాసిన ఉత్తరం మహోన్నత లక్ష్యాన్ని సాధించ దలచిన వ్యక్తి ప్రకృతిని వేడుకున్న రీతిలో ప్రార్ధించిన వైనాన్ని,ప్రజాస్వామ్యబద్ధమైన వాదనా పటిమతో అబ్బురుపరిచిన ఆ మావోయిస్టు నేత అభ్యర్ధనను ప్రభుత్వం మానవతా దృష్టితోనే అర్థం చేసుకోవాలి! గొప్ప గొప్ప చదువులు చదివి రాజనీతి తెలిసిన అనేక మంది మంత్రులు, ఉన్నతాధికారులు ప్రభుత్వంలో ఉన్నరు.వారు ఈ అభ్యర్ధనను విశాల హృదయంతోనే అర్థం చేసుకోవాలి.తప్ప తమ రాజకీయ ప్రత్యర్థుల దృక్పదంగా భావించవద్దు.ఈ మావోయిస్టు నేత అభ్యర్ధన గొప్ప యుద్ధనీతిని ప్రతిపాదిస్తున్నది.

అధికారం ఎవరికీ శాశ్వతం కాదు! బ్రతికినన్నాళ్ళు మానవత్వమే మనిషితో నిలువెత్తు నిలవాలి!

సత్యం మాత్రమే దేదీప్యమానమై వెలగాలి!న్యాయం మాత్రమే జగత్ విజేతయై గెలవాలని ప్రకృతి నిరంతరం కోరుతుంటుంది!.

ప్రకృతి నియమాలకు, చలన సూత్రాలకు విరుద్ధంగా ప్రవర్తించిన వ్యక్తులయినా, సామాజిక శక్తులయినా విధ్వంసమై తీరక తప్పని పరిస్థితి ఉత్పన్నమై తీరుతుందని మనకు చరిత్ర బోదిస్తున్నది.ప్రపంచంలోని యావత్ సిరిసంపదలను కొల్లగొట్టడానికి దేశ దేశాల మీద స్వైరవిహారం చేస్తున్న బహుళ జాతుల దౌష్ట్యాన్ని చూసి,బహుళజాతుల ప్రయోజనాల కోసం మానవాళి మీద సామ్రాజ్యవాదులు,వారి కీలుబొమ్మలు జరుపుతున్న దారుణ,మారణకాండకు చలించి,తన మాతృభూమి యెడల,తన దేశ ప్రజల యెడల,తన దేశ సిరిసంపదల యెడల శాంతి బృందానికి ఉన్న అకుంటిత దేశభక్తి మాత్రమే వారిని యుద్ధ భీభత్సాన్ని వ్యతిరేకిస్తూ,శాంతి స్థాపన కోసం తమ వంతు ప్రయత్నం చేయడానికి వారిని నేడు దేశంలో నెలకొన్న పరిస్థితులు పురికొలిపినట్లు భావించవచ్చు.అందుకే వారు శాంతి బృందంగా ఏర్పడి కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్నరు.భారత ప్రభుత్వ సైన్యాల శక్తి,సామర్థ్యాల ముందు మావోయిస్టు పార్టీ రాజకీయంగా బలశాలిగా,సైనికంగా అత్యంత బలహీనమైనదిగా,ప్రభుత్వ సైన్యాలు సైనికంగా ఎంతటి శక్తివంతమైనవో, తధ్విరుద్ధంగా రాజకీయంగా అత్యంత బలహీనమైన విగా అనేకమంది విశ్లేషిస్తుంటరు.

అలాంటి నేపథ్యంలో మేం చేస్తున్న ముప్పేట దాడిని తట్టుకోలేకనే, భీతిల్లిపోయిన మావోయిస్టులు చర్చలకు వస్తామనే ప్రతిపాదనను అంగీకరిస్తున్నారని ప్రభుత్వం భ్రమిస్తున్నట్లున్నధని,చర్చల ధ్వారా కాకుండా యుద్ధం ధ్వారానే సమస్యను పరిష్కరించే ప్రయత్నంలో ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నరు. మావోయిస్టుల ప్రతిపాదనను కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నట్లు వారిపై ముప్పేట దాడి కొనసాగిస్తున్నట్లు ప్రజల్లో ఓ చర్చ జరుగుతున్నది. శాంతికి కట్టుబడి తీరుతామని నక్సలైట్లు ప్రజల హృదయాలను కొల్లగొట్టారు.కేంద్ర ప్రభుత్వం ప్రజల నుండి వేరుపడిపోయింది.కెసిఆర్ తన పాలనలో ఏమైనా చేయవచ్చుగాక లక్షలాది మంది ప్రజలు హాజరైన తన పార్టీ బిఆరెస్ రజతోత్సవ సభలో మావోయిస్టులతో చర్చలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినప్పుడు ఈలలు,చప్పట్లు కొట్టి ఆదివాసులంటే తెలంగాణ ప్రజలు ఎంతటి ప్రేమాస్పదులో,

తమ వంతు సంఘీభావాన్ని ప్రకటించిన గడియలు చారిత్రాత్మక సందర్భంగా చెప్పుకొస్తున్నరు.ఆ మహా ప్రభంజనాన్ని ఉద్దేశించి "కాల్పుల విరమణ కోసం కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం వ్రాద్దామా"?అని కెసిఆర్ అడిగితే సర్వత్రా చప్పట్లు.అవి కేవలం నక్సల్స్ మీద ప్రేమ మాత్రమే అనుకోవడం కన్నా,అమాయకులైన ఆదివాసుల ప్రాణాలను తీయొద్దని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల హృదయపూర్వక వేడ్కోలుగా చెప్పవచ్చు. ఇరువర్గాల మధ్య మొదలైన యుద్ధంలో జరుగుతున్న మారణకాండను ఆపాలని వారు ప్రదర్శించిన మానవత్వంగా పరిగణించవచ్చు.ఇలాంటి పరిస్థితుల్లో, సందట్లో సడేమియాలాగ జరుగుతున్న మారణహోమాన్ని ఆపకుండా సర్కార్ "అబ్బుర పులి అంటే,తోక కిలోమీటర్ల పొడుగున్నదని మీడియా ఊదరగొడుతున్నది.ఆపరేషన్ కర్రెగుట్ట,మడావి హిడ్మా తప్ప మీడియాలో మరేం లేదు. వారివారి బుర్రలల్లో పుట్టిన భూజుకు గరం మసాల దట్టించి, బట్టతలకు మోకాలుకు ముడిపెట్టి,తలా తోక లేని పద్ధతిలో ఊదర గొట్టే ఓ దిక్కుమాలిన వాదన చేస్తున్నది.అంతులేని అట్టహాసం చేసి లొట్టపీసును కూడా పట్టి ఇసుమంత సత్యాన్ని అయినా నిరూపించలేక మీడియా వెకిలితనపు నస పెడుతున్నది. పశ్చిమాసియాలోని పాలస్తినా నగరమైన గాజాను చుట్టుముట్టి పోరాడే వాళ్ళను మట్టుబెట్టి ఆ నేలను విధ్వంసం చేసి ప్రజలను భీభత్సపరిచి ప్రజలకు సరఫరాలను నిలిపి వేసి ఖాళీ చేయించి గాజా నేలను కబ్జాపెట్టి తీరడానికి అమెరికా పన్నిన కుటిల పన్నాగం మధ్య భారతం మీద అమలౌతున్నదని అనేక మంది విశ్లేశిస్తున్నరు.

అందుకు 500 మంది మనుషులు(ఆదివాసీలు) కూడా,నివసించని కర్రె గుట్టలను 25వేల మంది ప్రభుత్వ సాయుధ బలగాలు చుట్టు ముట్టడం అంటే, ఎవరిని రక్షించడానికి?కేవలం హిడ్మాను,ఆయన నాయకత్వంలోని గెరిల్లాలను పట్టడానికో,మట్టుబెట్టడానికో ఆ చర్య పరిమితం కాదు.అవ్వ చుట్టూ,వయ్యారమైన జంగలేస్తూ ఎడతెరిపి లేకుండా అంగలారుస్తూ, సంకలో సంచి పెట్టుకుని చేతిలో మూట పట్టుకుని అంతగా ప్రదక్షణ చేయడం అవ్వకు బువ్వ పెట్టడం కోసం కాదు.ఆమె చెవులకు ఊగులాడుతున్న గంటీలను కొట్టేసే పన్నాగాన్ని, యెట్లా అమలు చెయ్యాలని శోధించే నక్క జిత్తుల మనవడిని మరిపిస్తున్నదని,ప్రజల మధ్య ఒక విధమైన వాదన కొనసాగుతున్నది.

కేంద్రం ఆదివాసీ ప్రాంతాల మీద చేస్తున్న ఆ దాడిని ఆదివాసీల రక్షణ కోసం అనుకుందామా? అంటే అక్కడ నిక్షిప్తమై ఉన్న ఐరన్ ఓర్ లాంటి అనేక రకాల ఖనిజ సంపద కోసం అని ఆదివాసీ సంఘాలు వాదిస్తున్నవి.మానవ సమాజం ఉనికిలోనికి వచ్చిన నాటి నుండి మేం నివసిస్తున్న మా నేలను,అక్షయపాత్రలా మాకు అన్నింటిని ఇస్తున్న మా జీవ గడ్డను అమెరికా,యూరోప్ తదితర దేశ,దేశాల బహుళ జాతి కంపెనీలకు బంగారు పళ్లెంలో పెట్టి అప్పగించడానికి,వారికి పకడ్బంధీగ రక్షణ కల్పించడానికి మాత్రమే ఈ దాడి జరుగుతున్నదని ఆదివాసీ సంఘాలు,వారి సమర్ధకులు వాదిస్తున్నరు.సరిగ్గా ఆదివాసీ ప్రాంతాల్లో కర్రె గుట్టల మీద ప్రభుత్వ బలగాల దాడి జరుగుతున్న వేల ప్రభుత్వ రంగ బ్యాంకులను కొల్లగొట్టి దేశ ప్రజలను నిండా ముంచి,దేశం విడిచి పారిపోయి విదేశాల్లో మెట్టబెట్టిన మొహుల్ చోక్సీ,నీరవ్ మోడీ లాంటి ఎగవేతదారులకు,దేశంలో ఓ మోస్తరు రాజకీయం వెలగబెడుతున్న చగన్ బుజబల్, అనిల్ దేశముఖ్ లాంటి అనేక మంది రాజకీయ ప్రముఖుల ఆర్థిక నేరాల మీద ధర్యాప్తు చేస్తున్న ఫైల్స్ బొంబాయి లోని ఈడీ ఆఫీస్ లో తగల బడి పోతున్నవి.ఇలాంటి ద్రోహులు రక్షించబడి,ఆదివాసీలు ఎందుకు శిక్షించబడాలో చెప్పాలని, ఆదివాసీ సంఘాలు ప్రశ్నిస్తున్నవి. జరుగుతున్న విధ్వంసానికి పరిష్కారం అర్ధం కాని పరిస్థితుల్లో దేశం నేడు కొట్టుమిట్టాడుతున్నది.తీవ్రమైన సాంఘిక,ఆర్థిక, రాజకీయ, మానసిక సంక్షోభం అంచుల మీద నిలబడి దేశ ప్రజానీకం ఒక పెను సవాలును ఎదురుకుంటున్నది.చరిత్రలో ఏదో ఒక దేశ సామాజిక,ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అంతర్గత వైరుధ్యాలలో నుండి ఉత్పన్నమైన పరిస్థితుల నుండి ఉద్భవించిన ఒక విప్లవ రాజకీయ పార్టీని,దాని రాజకీయ బలగాలను,దాని సైనిక నిర్మాణమైన గెరిల్లాలను ఊచకోత కోసి తుదముట్టించడం అసంభవం.అలా ఎవరైనా కలలు కంటే,అవి పగటి కలలుగా మిగిలిపోవడం తప్ప ఏమీ మిగలదని చరిత్ర బోదిస్తున్నది. ప్రభుత్వ సైన్యాలు ఈ దేశ బిడ్డలే అయినప్పటికీ, ప్రజలు వారికన్నా,గెరిల్లాలను మాత్రమే హృదయ పూర్వకంగా ఆధరిస్తరు. ఎందుకంటే తప్పు చేసినా,ఒప్పు చేసినా,అను నిత్యం వారి రెక్కల్లో బొక్కల్లో ఒక్కరిగా మెదులుతూ, వారు పోసిన కలో,గంజో త్రాగి వారికి ఇష్టమైన మృధువైన బాష తో ఆత్మీయతతో కూడిన పదాల కూర్పుతో ఆత్మీయమైన బంధాలను కలగలిపి అవ్వ,అయ్యంటూ వారి మధ్యలోనే ఎన్ని కష్టాలైనా ఎదురుకుంటూ ఆ ప్రజల కష్ట, నష్టాలను పంచుకుంటూ ఉంటుంటరు.ప్రభుత్వ బలగాలు ఏ దేశంలో నైనా అందుకు విరుద్ధంగా లాటీలను, తూటాలను, ఉక్కు భూట్లను బంద భూతులను ప్రయోగిస్తుంటరు. అందుకే కమ్యూనిస్ట్ గెరిల్లాలు నేలమీద కాళ్ళు నిలిచి నడుస్తుంటరు ప్రభుత్వ సైన్యాలు నేలను విడిచి సాము చేస్తుంటరు.ఇవే ఇరువర్గాల బలం బలహీనతలని అనేక మంది విశ్లేషకులు చెప్పుకొస్తున్నరు.అందుకే ప్రభుత్వాలు ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించకుండా,సమస్య పరిష్కారాన్ని కోరి ఉద్యమాలను నడిపిన వారిని నిర్మూలించి తీరుతానని తిథి నక్షత్రాలను ప్రకటించడం తెలివైన వాదనగా భావించలేం.ప్రపంచంలోనే మొనగాడిగా ప్రకటించుకున్న అమెరికా, వియత్నాం కమ్యూనిస్ట్ గెరిల్లాలను 24 గంటల్లో తుద ముట్టిస్తానని వెర్రి ప్రగల్భాలు పలికి 14ఏళ్ళు యుద్ధం చేసి వియత్నాం గెరిల్లాల చేతిలో చావు దెబ్బలు తిని రాత్రికి రాత్రే ముఖం దాచుకుని తోక ముడిచిన విషయం తెలిసిందే.చైనాలోని చాంగ్-కైషేక్ సైన్యాలు విముక్తి ప్రాంతాలను విచ్చిన్నం చేసి చైనా గెరిల్లాలను తీవ్రంగా అణిచివేసి కొండల్లోకి తరిమి వేసినా మావోయిస్టు గెరిల్లాలను సైనికంగా నిర్మూలించలేకపోగా,వారి రాజకీయ విజయాన్ని ఏ మాత్రం ఆపలేక పోయారు.హమాస్ తో చర్చలు చేసి ఒప్పందాన్ని కుదుర్చుకుని కపటంతో దాన్ని భగ్నం చేసిన ఇజ్రాయెల్, అమెరికాల గాజా విధ్వంసం భవిష్యత్తులో అరబ్బులను ఐక్యం చేయబోతున్న తీరును మన దేశంలో అనుసరించకూడదు."ప్లేటోకి,ప్రియ శిష్యుడు అలెగ్జాండర్ కు ఆది గురువు,ప్రపంచ మానవాలికి మహా గురువు,సకల రంగాలను ఔపోసన పట్టిన బహుముఖ ప్రజ్ఞాశాలి,ప్రజాస్వామిక సిద్ధాంత పితామహుడు అరిస్టాటిల్.ఆయనను చదివిన యూరోప్ ఖండం పారిశ్రామిక విప్లవాన్ని విజయవంతం చేయగలిగింది. శాస్త్రీయమైన ధృక్పదాన్ని అనుసరించి తమ నేల మీద అద్భుతాలను ఆవిష్కరించగలిగింది.నూతన ప్రపంచాన్ని నిర్మించగలిగింది. అందుకే ప్రపంచానికి రాజగురువుగా పరిచయం చేసుకుంటున్న ఘనత వహించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల, ప్రజాస్వామిక వాదుల విజ్ఞప్తిని గౌరవించాలి.ఆదివాసుల మీద జరుగుతున్న దాడిని ఉపసంహరించాలి.

దేశాన్ని బొందల గడ్డగా,స్మశానపు శవాల దిబ్బగా మారకుండా విజ్ఞత ప్రదర్శించాలి.

సైద్దాంతికంగా మావోయిస్టులు తమ పార్టీకి రాజకీయ విరోదులని ఎవరైనా భావిస్తే భావించవచ్చు గాక,రాజ్యాంగం మీద ఆనతో పాలన చేసే మీకు మావోయిస్టు రాజకీయవాద గెరిల్లాలైనా,ఆదివాసీలైనా నైతికంగా ఈ నేలపై మీలాగే పుట్టిన మీ తోబుట్టువుల లాంటి వారేననే సత్యం మీకు స్పష్టంగా తెలుసునని ఈ దేశం ఘోషిస్తున్నది.మనదేశ సర్వసైన్యాల అపారమైన శక్తి సామర్థ్యాల ముందు మావోయిస్టుల సైనిక శక్తి పిపీలికమంత చిన్నది.కనుక విజ్ఞతను ప్రదర్శించి పాలకుడిగా మీ రాజకీయ ప్రతిష్టను ఇనుమడింపచేసే రాజనీతిని పాటించండి.ఇన్నాళ్లు కొట్లాడుకుందాం రమ్మని మీ సవాల్ కు ప్రతి సవాల్ విసిరిన వాళ్ళు మన దేశ ప్రజల ప్రయోజనం కోసం మనం కలిసి మాట్లాడుకుందాం అంటున్నరు.వారేమంటున్నరో స్వయంగా మీరే వినండి శత్రు దేశ ప్రతిపాధననైనా ధీశాలిగా అంతర్జాతీయ వేదికల మీద వినధలచిన,చర్చించదలచిన మీరు ఈ దేశ ప్రజల విజ్ఞప్తిని కూడా వినే విశాల హృదయం మీకు ఉంటుందని ఒక విశ్వాసం.మహాభారత యుద్ధం ఇరువర్గాలకు ఏం మిగిలించిందనే ఇతిహాసం మీకు తెలుసు.యుద్ధం వినాశకారి!శాంతి మాత్రమే అభివృద్ధికి మూలం.గనుకనే వారు మీతో మాట్లాడడానికి అనువైన ప్రశాంత పరిస్థితుల్ని సృష్టించడానికి అవసరమైన యుద్ధనీతిని పాటించి,తమ సైన్యాలను బ్యారక్ లల్లోకి పిలిపించుమని దేశ హోమ్ మంత్రిని ఆదేశిస్తారని శాంతి కాముకుల ఒక చిన్న ఆశ వారి కోరికను మన్నిస్తారని ఒక ఎదురుచూపు.ఎవరు ఏ బాష్యం అయినా చెప్పవచ్చు గాక! ప్రజాస్వామిక వాదుల విజ్ఞప్తిని గౌరవించి మావోయిస్టులు చర్చలకు అంగీకరించారని ప్రజలు బావిస్తున్న పరిస్థితి ఉన్నది. గనుక ప్రభుత్వం కాల్పులు విరమించి చర్చలకు పిలవకపోతే ప్రభుత్వం యుద్ధోన్మాధిగా అప్రతిష్ట పాలయ్యే ప్రమాదం ఉంది.చర్చలకు సంసిద్ధత తెలిపిన మావోయిస్టు గెరిల్లాలు ప్రజల విజ్ఞప్తిని గౌరవించగల సుగుణ శీలులుగా,ప్రభుత్వ నిరంకుశ యుద్దానికి జంకని హీరోలుగా ప్రఖ్యాతి చెందే అవకాశం ఉన్నది. వారిని తీవ్రంగా అణిచి వేసి అవమానకరమైన రీతిలో ఆయుధాలతో లొంగిపొమ్మని పిలిస్తే అడవులను వదిలేసి రాక పోవచ్చు.వారిపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసి, సార్వత్రిక క్షమాబిక్ష ప్రకటించి రాజ్యాంగానికి కట్టుబడి రాజకీయ ప్రచారం చేసుకొమ్మని అవకాశం కలిపిస్తే వారిని బహిరంగ స్రవంతిలో నిలబెట్టడానికి సాయుధ సైన్యాల అవసరం ఎందుకు?జనం వారికి జ్ఞానాన్ని అందించగలరని, సమాజానికి సరిపోయే కార్యాచరణను నిర్ణయించగలరని అనేక మంది వాదిస్తున్నరు.



ఎస్సార్ యాదవ్ (సీనియర్ జర్నలిస్ట్, సామాజిక, రాజకీయ విశ్లేషకులు)

## జాజుల శ్రీనివాస్ గౌడ్ ను సన్మానించిన బీసీ సంఘాల నేతలు



**సంస్థాన్ నారాయణపురం, మే 4(తెలంగాణ వాణి ప్రతినిది)** గత కొన్ని సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నిర్విరామముగా చేసిన ఉద్యమ ఫలితమే ఈ విజయమనీ, ఏప్రిల్ 2 న ఢిల్లీ కేంద్రంగా జంతర మంతర్ లో దాదాపు 2 వేల మంది బీసీ శ్రేణులతో జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జరిగిన బీసీల పోరు గర్జన ఫలితమే నేడు కేంద్ర క్యాబినెట్ తీసుకుని నిర్ణయమని అన్నారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ ని ఆదివారం శాలువాతో సన్మానించిన బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఉద్యమం ఇంతటితో ఆగకుండా మేమెంతో మా వాటా మనకు దక్కేంతవరకు మన ఉద్యమం కొనసాగుతూనే ఉండాలనీ, అప్పటివరకు జాజుల శ్రీను అన్నతో మనందరం కూడ అడుగులో అడుగు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొలెపల్లి లక్ష్మణ్, యువజన సంఘం ఉపాధ్యక్షుడు కొల్లూరు నవీన్, బీసీ యువజన సంఘం నియోజవర్గ నాయకులు శ్రీకాంత్ , జాజుల భాస్కర్, కొండ రవీందర్, జాజుల రవీందర్, రామ కృష్ణ, ప్రవీణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## సమాజ హితమే జర్నలిస్టుల లక్ష్యం



**తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, (మే 04) :**

సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలు, సంఘటనలను, రాజకీయ ముఖ చిత్రాన్ని, ప్రజల మనోగతాన్ని మీడియా ప్రతిబింబించాలి కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ బి సురేష్ లాల్ అన్నారు. ఆదివారం కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం 2022-2024 జర్నలిజం ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం దూర విద్య కేంద్రం సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు. ముందుగా పహల్గం లో ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారికి సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం డైరెక్టర్ సురేష్ లాల్ మాట్లాడారు. పేదరికం నిరక్షరాస్యత ఆకలి లాంటి రుగ్మతలు లేని సమాజం ఉండాలని జర్నలిస్టులు తపన పడాలని ఆయన ఆకాంక్షించారు. జర్నలిస్టులు మంచి సమాజం కోసం నిరంతరం నిఘా వేసుకొని ఉండాలన్నారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మధ్యమాల విస్తృతి మూలంగా ప్రపంచంలో ఏ సంఘటన జరిగిన కణాల్లో శరవేగంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులకు సృజనాత్మకత ఉండాలని ఆచార్య బి సురేష్ లాల్ సూచించారు. జర్నలిజంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవడానికి జర్నలిజం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు కాలంతో పోటీ పడి పనిచేసే తత్వం ఉండాలన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చిన మార్పు మూలంగా గుర్తించిన మేధ (ఏఐ) మిషన్ లర్నింగ్ (ఎంఎల్) మీడియా స్వరూపాన్ని మార్చేశాయన్నారు. గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... జర్నలిస్టులు సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. జర్నలిస్టులు సత్ప్రవర్తనతో మెలగాలని చెప్పారు. జర్నలిజం కోర్స్ చదివితే సమాజాన్ని చదివినట్టుగా ఉంటుందన్నారు. తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాల మట్టి వాసన తెలిసిన వ్యక్తిగా ఈ ప్రాంతానికి వచ్చానన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం కు చెందిన డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ... వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి దేశ, రాష్ట్ర నలుమూలల్లో ప్రముఖ జర్నలిస్టులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారన్నారు. వరంగల్ లోని జనధర్మ, వరంగల్ వాణి దినపత్రికలను తాను లెటర్ ప్రెస్ లో చూసానని, ప్రస్తుతం డిజిటల్ మీడియాను చూస్తున్నానని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ... జర్నలిజం చదివిన విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే విధంగా నడుచుకోవాలన్నారు. వారు వారి ప్రతిభను చూపిస్తూ సమాజానికి ఉపయోగపడే వార్తలను రాయాలన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీయాలని సూచించారు. జర్నలిజం కోర్స్ చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు కొదవ లేదన్నారు. అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ఆటపాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహారాములు, పెరుమళ్ళ వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, డాక్టర్ మోటే చిరంజీవి, డాక్టర్ శంకర్, సిబ్బంది ప్రనుప్,విద్యార్థులు ఈర్ల కుమార్, కుడుతాడి బాపురావు, దుబాసి రవీందర్, బి కమలాకర్, పున్నంచందర్, సునీత, మహోన్నత, లోకేష్, కృష్ణ, అభిషేక్ రెడ్డి, కుమారస్వామి, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## పల్లె పాటలకు ప్రాణం పోస్తున్న దాసారపు నరేష్.

అచ్చమైన తెలుగు జానపదంతో పల్లెల్లో పాడుకునే విధంగా సిరిమల్లె చెట్టు కింద రాగులమ్మ పాటను రచించిన దాసారపు నరేష్ ఎన్నో పాటలు సమాజానికి అందిస్తూ యూట్యూబ్ ఛానల్లో చాలా పాటలు రాసి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్న నరేష్ రాసిన పాట సిరిమల్లె సేట్టు కింద రాగులమ్మ అనే పాట ఎన్ఎస్ఆర్ ఫోక్స్ యూట్యూబ్ ఛానల్ లో శనివారం రోజున విడుదల కాబోతుందనీ పాటను అందరు ఆదరించాలని దాసారపు నరేష్ కోరారు. ఈ పాటకు నాగు నాయక్ , సత్య ఈషా ,విష్ణు పాటలో నటించారు అదేవిధంగా మ్యూజిక్ హాని గణేష్ , గాయని కార్తీక్ జాదవ్, నిర్మాత లకావత్ రాములు సత్తెమ్మ ఆధ్వర్యంలో ఈ పాటను నిర్మాణం చేశారు ఈ పాట తాడ్వాయి మండలం గంగారం పరిసర ప్రాంతాల్లో ఈ పాట చిత్రీకరణ చేశారు. అతి త్వరలో ఈ పాట మొత్తం మన ముందుకు రాబోతుందని నరేష్ మండల కేంద్రంలో పేర్కొన్నారు

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ కి ఆయువుపట్టు

**కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్దాం**
**పార్టీని బలోపేతం చేద్దాం**
**కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్**
**నీలం మధు ముదిరాజ్**

**మెదక్ : 04 మే (తెలంగాణ వాణి ప్రతినిధి)**

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆయువుపట్టని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు ఆదివారం సంగారెడ్డిలోని ఒక ప్రైవేట్ హోటల్లో జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ టీజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి జిల్లా అబ్జర్వర్లు పరిగి ఎమ్మెల్యే రామమోహన్ రెడ్డి దయాకర్ మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ చంద్రశేఖర్ స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డీ సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాల అమలు చేస్తుందని తెలిపారు దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను సైతం పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు తెలంగాణలో చేపట్టిన బీసీ కులగణన ను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు బీసీ రిజర్వేషన్లతో పాటు ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేపట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు దానికి తోడు




ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో అనేక హామీలను ఇప్పటికే అమలు చేస్తున్నామని వివరించారు

ఈ విషయాలన్నీ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు

కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి పార్టీ గుర్తించి పెద్దపీట వేస్తుందని వారు భరోసా ఇచ్చారు త్వరలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చేపట్టనున్న పార్టీ పదవులు భర్తీ లో కష్టపడ్డ కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు రానున్న స్థానిక ఎన్నికలలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉజ్వల్ రెడ్డి కాట సుధా గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22న కరీంనగర్ "హిందూ ఏక్తా యాత్ర".

- యావత్ దేశమంతా గల్లా ఎగరేసుకునేలా మోదీ చర్యలుండబోతున్నాయ్.
- పెహల్ గాం ఘటనతో దేశ ప్రజలంతా ఆవేశంతో రగిలిపోతున్నారు.
- హిందువుల సత్తా చాటేలా ఈనెల 22న కరీంనగర్ "హిందూ ఏక్తా యాత్ర".
- లక్ష మందితో కరీంనగర్ లో హిందు ఏక్తా యాత్ర నిర్వహిస్తాం.
- కరీంనగర్ లో బీజేపీ నాయకులతో కలిసి 'హిందూ ఏక్తా యాత్ర' సన్నాహక సమావేశం.
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్.



**కరీంనగర్ బ్యూరో మే 04 (తెలంగాణ వాణి)**

పెహల్ గాం" ఘటనతో దేశ ప్రజలంతా ఆవేశంతో రగిలిపోతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ నేపథ్యంలో యావత్ దేశ ప్రజలంతా గల్లా ఎగరేసుకునేలా మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోబోతోందని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరు విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఉన్న కమిట్ మెంట్, తెగువ, ధైర్య సాహసాలు అతి త్వరలోనే యావత్ ప్రపంచం చూడబోతోందన్నారు. ప్రస్తుతం దేశంలోని ప్రజలంతా ఐక్యత చాటాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అందులో భాగంగా హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 22న కరీంనగర్ లో కనీవినీ ఎరగని రీతిలో 'హిందూ ఏక్తా యాత్ర'ను నిర్వహించబోతున్నామని ప్రకటించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఒక్క హిందువు ఈ యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా భవిష్యత్తులో జరగబోయే హిందూ ఏక్తా యాత్రలకు కరీంనగర్ స్పూర్తిగా నిలవబోతోందన్నారు. అది వారం కరీంనగర్ రేకుర్తిలోని మహాలక్ష్మీ గార్డెన్ లో హిందూ ఏక్తా యాత్ర ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బండి సంజయ్ తోపాటు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, నగర మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ తదితరులు హాజరయ్యారు. సమావేశానికి హాజరైన వందలాది మంది బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. ప్రతి ఏటా కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర కోసం ప్రపంచంలోని హిందువులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. విదేశాల్లో ఉండే హిందువులు సైతం ఆరోజు యాత్రలో పాల్గొని హిందువుల ఐక్యతను చాటి చెబుతారు. హిందూ ఏక్తా యాత్ర తరువాత కరీంనగర్ లో చాలా మేరకు బలవంతపు మతమార్పిడులు, లవ్ జిహాదీలు ఆగిపోయాయి. అయితే పెహల్ గాంలో ఉగ్రవాదుల జరిపిన ఉన్మాద చర్యలతో యావత్ ప్రజలు, హిందూ సమాజం ఆవేశంతో రగిలిపోతోంది. ఎప్పుడెప్పుడు పాకిస్తాన్ పైన ప్రతీకార చర్యలు తీసుకుంటారా? అని ఆలోచిస్తున్నారు. కానీ ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ఒక దేశంతో యుద్ధం చేయాలంటే అనేక పర్యవసానాలు ఎదురవుతాయి. అన్నీ బేరీజు వేసుకున్న తరువాతే ఈ విషయంలో ముందుకు వెళ్లాలి. ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ అదే పనిలో ఉన్నారు. కానీ ఒక్కటి మాత్రం నిజం. యావత్ దేశ ప్రజలంతా సగర్వంగా గల్లా ఎగిరేసుకునేలా మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోబోతోంది. అంతేకాదు, ఉగ్రవాదంపై పోరు విషయంలో మోదీ తెగువ, పట్టుదల, పోరాట పటిమను కూడా యావత్ ప్రపంచానికి తెలిసిరాబోతోంది.దేశంలోకి ఉగ్రవాదులు చొరబడి బాంబు పేలుళ్లు, కాల్పులకు పాల్పడుతున్నారనే ఇక్కడున్న కొంత మంది సహకారం ఉంటేనే సాధ్యమైతుంది. లుంబినీ పార్క్, దిల్ సుఖ్ నగర్, గోకుల్ చాట్ బాంబు పేలుళ్లకు ఉగ్రవాదులు పాల్పడ్డారంటే ఇక్కడున్న కొందరు సహకరించడంవల్లే జరిగింది. జగిత్యాల, కోరుట్ల పీఎఫ్ఐకి అడ్డాగా మారాయి. బహిరంగంగా పీఎఫ్ఐ కార్డులుతో ర్యాలీలు నిర్వహించినా కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు కనీసం కేసులు కూడా పెట్టలేదు. ఈ తరుణంలో జరగబోయే హిందూ ఏక్తా యాత్ర సందర్భంగా హిందువులంతా హాజరై ఐక్యతను ప్రదర్శించి సత్తాను చాటాల్సిన సమయం ఆసన్నమైంది. ఉగ్రవాదుల, దేశద్రోహుల వెన్నులో వణుకుపుట్టేలా కరీంనగర్ లో ఈనెల 22న కనీవినీ ఎరగని రీతిలో హిందూ ఏక్తా యాత్రను నిర్వహించబోతున్నాం. ఒక్క కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే లక్ష మందికి తక్కువ కాకుండా హిందువులంతా హాజరవుతారని అంచనా వేస్తున్నాం. హిందువులంతా ఈ యాత్రకు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ బూత్ ల వారీగా సమావేశాలు నిర్వహించి ప్రతి ఒక్కరూ ఈ యాత్రకు తరలివచ్చేలా చూడాలని కోరుతున్నా. జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ లో హిందువులంతా ఏకమయ్యారని, దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లలో వణుకు మొదలైంది. ఈనెల 22న కరీంనగర్ లో నిర్వహించబోయే ఏక్తా యాత్రతో తెలంగాణ వ్యాప్తంగా హిందువులంతా ఏకమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పడం ఖాయం. అని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి సీతక్క



**ధర్మారం: మే 04 (తెలంగాణ వాణి విలేకరి)** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో ని తెనుగువాడ నుండి ఎండపల్లి కి వెల్లడానికి బీటీ రోడ్డు, రెండు కల్వర్టుల నిర్మాణానికి 3 కోట్ల 20 లక్షల రూపాయల నిధులను ధర్మపురి శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గతంలో మంజూరు చేయడం జరిగింది , అనంతరం అధికారులు సర్వేలు చేసి ప్రభుత్వానికి రిపోర్ట్ చేశారు,అట్టి పనుల ప్రారంభోత్సవానికి సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు స్థానిక తహశీల్దార్ ఎండి వకీల్ ఒక ప్రకటనలో తెలిపారు. తెనుగు వాడనుండి ఎండపల్లి రోడ్డు వరకు గత 50 సంవత్సరాల క్రితమే రోడ్డు వేయుటకు ఆనాటి ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని ఈ రోడ్డు పాత నక్షకు ఉన్నట్లు గ్రామస్తులు రైతులు తెలిపారు. ఈ రోడ్డు పూర్తయితే రవాణా సౌకర్యంతో పాటు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామస్తులు కోరుతున్నారు. ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రోడ్డు, కల్వర్టు లు ప్రారంభానికి నోచుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# చలివేంద్రం ప్రారంభించిన మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ డి నాగేష్



హైదరాబాద్ / శేరిలింగంపల్లి మే 04(తెలంగాణ వాణి విలేకరి) మాదాపూర్ డివిజన్కృష్ణకాలనీలో మందల మల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించినా మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ డినాగేష్ మాట్లాడుతూ మాధపూర్ డివిజన్లోనిమల్లా రెడ్డిఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించటం నాకు సంతోషంగా ఉంది మాధపూర్ డివిజన్ రాజీరెడ్డి కుటుంబసభ్యులు కృష్ణకాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు సురేష్ నాయక్ మాధపూర్ డివిజన్ ప్రెసిడెంట్ రంగారెడి డిస్ట్రిక్ట్ సెయింట్ సెల్ చైర్మన్ టిపిసిసి

# జాతీయ ఉత్తమ జర్నలిస్టు అవార్డు

**-మందమర్రి జర్నలిస్ట్ జాడ క్రాంతి కుమార్**




**మంచిర్యాల, మే 04 (తెలంగాణ వాణి):** మీడియా రంగంలో ఉత్తమ పాత్రికేయుడిగా నవసమాజ నిర్మాణం కోసం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ తనదైన శైలిలో వార్తా కథనాలు రాస్తూ, జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ ప్రధాన ధ్యేయంగా పనిచేస్తూ ముఖ్యంగా కరోనా కాలంలో స్వచ్ఛందంగా ఎటువంటి లాభపేక్ష ఆశించకుండా సామాన్య జర్నలిస్టుగా జాడ క్రాంతి కుమార్ టైమ్స్ ఆఫ్ వార్త దినపత్రికలో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి తెలంగాణ సంస్కృతి సాహిత్య సేవా సంస్థ మాచవరం సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం హైదరాబాదులోని త్యాగరాజ గానసభ లోని ఆడిటోరియంలో ఉత్తమ జర్నలిస్టు అవార్డుని మందమర్రి గ్రామానికి చెందిన జాడ క్రాంతి కుమార్ కు అందజేశారు. ఈసందర్భంగా అవార్డ్ అందుకున్న జాడ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని అవార్డుతో బాధ్యత పెరిగిందని ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తిమ్మారెడ్డి శివారులో ఎలుగుబంటి సంచారం

**భయాందోళనలో గ్రామస్తులు**



**ఎల్లారెడ్డి మే04 తెలంగాణ వాణి** ప్రతినిధిఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామ శివారులోని గుట్టపై ఎలుగుబంటి సంచారం చేస్తున్నట్లు గ్రామస్తులు గుర్తించారు. తిమ్మారెడ్డి గ్రామ శివారులోని గుట్టపై ఎలుగుబంటి సంచారం కళ్యాణి గ్రామానికి చెందిన మియా జానీ ఆదివారం ఉదయం తునికాకు సేకరణ కోసం తిమ్మారెడ్డి గ్రామ రామలింగం బావి పరిసరాలలోని మిషన్ భగీరథ నీటి ట్యాంక్ సమీపంలో తునికాకు కోసం వెళ్లినట్లు తెలిపారు. తునికాకు కోస్తున్న సమయంలో ఎలుగుబంటి పుట్టను తవ్వుతున్న విషయాన్ని గుర్తించినట్లు తెలిపారు. తిమ్మారెడ్డి గ్రామ శివారులోని గుట్టపై ఎలుగుబంటి సంచారం

భయాందోళనలో కళ్యాణి గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. శివారులోని గుట్టపై ఎలుగుబంటి సంచారంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. కళ్యాణి గ్రామానికి చెందిన మియా జానీ ఆదివారం ఉదయం తునికాకు సేకరణ కోసం తిమ్మారెడ్డి గ్రామ రామలింగం బావి పరిసరాలలోని మిషన్ భగీరథ నీటి ట్యాంక్ సమీపంలో తునికాకు కోసం వెళ్లినట్లు తెలిపారు. తునికాకు కోస్తున్న సమయంలో ఎలుగుబంటి పుట్టను తవ్వుతున్న విషయాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఎలుగుబంటి కనిపించడంతో తునికాకు సేకరణ వదిలేసి గ్రామానికి చేరుకున్నట్లు తెలిపారు. గుట్టపై ఎలుగుబంటి కనిపించిన విషయాన్ని అటవీశాఖ అధికారులకు సమాచారం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు. తునికాకు సేకరణకు వెళ్లినవారు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. దింతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే అటవీ శాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, మే : 04 ( తెలంగాణ వాణి ప్రతినిధి )** ఆదివారం జరుగిన నీట్ పరీక్ష సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 7 కేంద్రాలను సందర్శించి బయోమెట్రిక్ విధానాన్ని, సీసీ కెమెరా లను పరిశీలించి అన్ని పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, మెడికల్ క్యాంప్, విద్యుత్ సౌకర్యం ఏర్పాట్ల పై ఆరా తీసి, నీట్ పరీక్ష కు సంబంధించి పరీక్షా కేంద్రాల లో అన్ని




# 20 న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్.**

**ఎల్లారెడ్డి మే04 తెలంగాణ వాణి ప్రతినిధి**



ఈనెల 20వ తేదీన దేశవ్యాపితంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే చంద్రశేఖర్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయం దగ్గర జరిగిన కామారెడ్డి పట్టణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్చారని 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులకు హక్కులు లేకుండా చేశారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న హక్కులన్నింటినీ హరించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని కనీసం సంఘం పెట్టుకునే హక్కు కూడా లేకుండా చేస్తున్నదని ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు మారుస్తూ చట్టం చేశారని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తుంటే బిజెపి ప్రభుత్వం రోజుకు 178 రూపాయలు గా నిర్ణయించిందని అన్నారు. ఎంపీ లు ఎమ్మెల్యేలకు లక్షల రూపాయల వేతనాలు ఇస్తూ కార్మికులకు మాత్రం ఉన్న వేతనాలను తగ్గిస్తున్నారని విమర్శించారు.

ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంచుతూ మరోవైపు కార్మికుల నిజ వేతనాలను తగ్గిస్తుంటే కార్మికులు బతికేది ఎట్లా అని కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాల ఫెడరేషన్లు మే 20వ తేదీన జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. ఈ సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచాలని కార్మికులకు పిలుపునిచ్చారు.కామారెడ్డి జిల్లా లోని అన్నిరంగాల కార్మిక వర్గం 20వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్లు మినీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు సమ్మె కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది

# ఇంటర్ లో మొదటి స్థానంలో నిలిచిన జి రితికను సన్మానించినబోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్!

**బోథ్,మే 04(తెలంగాణ వాణి విలేకరి):** ఆదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రానికి చెందిన జి రితిక %౦%/: మారుతి సౌజన్య దంపతుల కుమారి అయినా రితిక ఇటీవల వెలువడిన ఇంటర్ మొదటి సంవత్సర ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాల్లో470/మార్కులకు గాను 468/మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానం నీలిచిన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆదివారం సోనాల మండల కేంద్రంలో సన్మానించి అభినందించారు.ముందుముందు మరింత ఉత్తమ ఫలితాలు సాధించి విద్యారంగ లో మంచి స్థాయిలో నిలవాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ బోథ్ ఎంపీపీలు తుల శ్రీనివాస్,ఇచ్చోడ మాజీ ఎంపీపీ ప్రీతంరెడ్డి,రాథోడ్ సజన్,మాజీ వైస్ ఎంపీపీ స్వామి, మాజీ సర్పంచులు సదానంద్,సురేందర్,నాయకులు సుధీర్ రెడ్డి,అభిలాష్ గ్రామస్తులు, పాల్గొన్నారు.




# ఐకేపీ సెంటర్లో ధ్యానమును పరిశీలించిన ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



**చౌటుప్పల్, మే 4 (తెలంగాణ వాణి ప్రతినిది)** చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం, దేవలమ్మ నాగారం, అల్లాపురం, ఏనుగంటి తండా గ్రామలలో ఐకేపీ సెంటర్ లో ధ్యానమును ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పరిశీలించి రైతుల తో మాట్లాడుతూ తుకాలు 41 కేజీ లు మాత్రమే పెట్టాలని,తూకం చెయ్యగానే వెంటనే లోడింగ్ చెయ్యాలనీ, మ్యాచుర్ 16 నుండి 17 శాతము వుండాలని, రైతులు కొనుగోలు చేసే మహిళలకు కృష్ణ సంఘానికి సహకరించాలనీ, రెండు, మూడు రోజుల్లో వర్షం వచ్చే సూచనలు వున్నాయి కాబట్టి రైతులు ధాన్యాన్ని జాగ్రత్త పరుచుకోవాలనీ, ఎ రకం ధాన్యానికైనా రూ.2320 ప్రభుత్వం సహకరిస్తుందనీ, రైతులు దళారులకు అమ్మకూడదని రైతులకు, అధికారులకు సూచించారు. వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, డైరెక్టర్ కరంటోతు శంకర్ నాయక్,ఎండీ గౌస్ ఖాన్,పబ్బు శ్రీకాంత్ గౌడ్,బోయ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం తో రైతుల సమస్యల పరిష్కారం

**జగిత్యాల జిల్లా లో మొదటి దిశగా ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సు కార్యక్రమం**
**బుగ్గారం పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేయడం అభినందనీయకం**
**ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిపిన వేముల సుభాష్**



**జగిత్యాల /బుగ్గారం :మే 4 (తెలంగాణ వాణి విలేకరి)** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం మూలంగా గత కొన్నేళ్లుగా రైతులు ఎదురకొంటున్న సమస్యలకు పరిష్కారం లభించునుందని జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ అన్నారు.ఆదివారం సుభాష్ బుగ్గారం లో మాట్లాడుతూ బుగ్గారం మండలాన్ని భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల రైతుల పక్షాన ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి చట్టం అమలు విషయంలో ధర్మపురి నియోజకవర్గంలోనే బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం అభినందనియామన్నారు. దీనికి తోడు బుగ్గార మండల ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమం బాగున్నదని సంతోషముక్తులయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు అదేవిధంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు సుభాష్ కృతజ్ఞతలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో ప్రవేశ పెట్టిన ధరణి కారణంగా వేలాది మంది రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం కాకుండా కొట్టుమిట్టాడి ఇబ్బందుల పాలయ్యారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి చట్టం అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద బుగ్గారం మండలం ఎంపికైన సందర్భం

పైలెట్ ప్రాజెక్ట్ కింద బుగ్గారం మండలం ఎంపికైన సందర్భంగా రెవెన్యూ అధికారులు అన్ని గ్రామాల్లో సధస్సులు నిర్వహిస్తారని వాటికీ రైతులు పెద్ద ఎత్తున హాజరై సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సుభాష్ రైతులకు సూచించారు.

## వడగండ్ల వానకు పంట నష్టం జరిగిన రైతులు ఆందోళన చెందవద్దు



**రావుల విద్యాసాగర్, హార్టికల్చర్ ఆఫీసర్ మునుగోడు**

**నాంపల్లి మే 4( తెలంగాణ వాణి ప్రతినిధి )** నాంపల్లి మండలంలోని మల్లపురాజుపల్లి,పసునూరు, తుంగపాటి గౌరారం, తిరుమలగిరి, వడ్డేపల్లి, ముష్టిపల్లి గ్రామ శివారుల్లో నిన్న సాయంత్రం వచ్చిన వాడగండ్ల వాన, భారీ వర్షం కారణంగా దొండకాయ తోటలు సుమారు 300 ఎకరాలు, నిమ్మ తోటలు 30 ఎకరాలు, మామిడి 10 ఎకరాలు, దోస 10 ఎకరాలు , మునగ 5 ఎకరాలు ఇతర కూరగాయలు సుమారు 10 ఎకరాలు మరియు వరి 20 ఎకరాల మేర నష్టం జరిగింది అని ప్రాథమిక అంచనా వేసి జిల్లా కార్యాలయం కు నివేదిక పంపారు, ఈ నష్ట పోయిన రైతులు తమ పాసుపుస్తకం, ఏ సర్వే నెంబర్ లో, ఏ పంట ఎంత నష్ట పోయారో వాటి వివరాలు ఏ ఈ ఓ ల దగ్గర నమోదు చేసుకోవాలని తెలిపారు, ఈ క్షేత్ర పర్యటన కార్యక్రమం లో మునుగోడు నియోజకవర్గం హార్టికల్చర్ ఆఫీసర్ రావుల విద్యా సాగర్ , తుంగపాటి గౌరారం క్లస్టర్ ఏ ఈ ఓ ఎం.జగన్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

## భగీరథ మహర్షి జయంతి

**దివి నుంచి భువికి గంగను రప్పించిన మహర్షి భగీరథ**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ : మే 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)** భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఆదివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బీసీ సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నివాళులు అర్పించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన భగీరథ మహర్షి జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధిస్తే వారిని భగీరథునితో పోలుస్తారని కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారని కలెక్టర్ అన్నారు భగీరథుడు కష్టపడి ఏదైనా సాధించగల మనిషి ఆయనను ఆదర్శంగా తీసుకుని మనం కూడా కఠోర శ్రమ చేసి లక్ష్యసాధన చేయాలి ఆయన దీక్ష సహనం పట్టుదల మనందరికీ భగీరథుడిని ఆదర్శంగా తీసుకుని మనం కఠోర శ్రమ చేసి పట్టుదల కలిగి మన లక్ష్యాలను సాధిద్దాం అని వివరించారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం బీసీ సంఘం నాయకులు పోచమ్మల నగేష్ జిల్లా కార్యదర్శి మార్కు నగేష్ సగర రాష్ట్ర కార్యదర్శి మార్క్ దత్తాత్రి సగర సంఘ నాయకులు సిద్ధి రాములు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ఠాపన

**వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కవంపల్లి**

**మానకొండూర్: ఆర్ సిమే 4 (తెలంగాణవాణి)తిమ్మాపూర్** మండలం పర్లపల్లి గ్రామంలోని శ్రీ భవాని చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు మంత్రోచ్ఛారణల మధ్య దీవెనలిచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్ తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ మాజీ అధ్యక్షుడు మోరపెల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, సిరిగిరి రంగారావు, కొండల్ రావు, కాసర్ల సంపత్, గంకిడి లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, పోలు రాము, రమేష్, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి సర్కార్ కృషి

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**మానకొండూర్ :ఆర్ సి మే 4 (తెలంగాణ వాణి)**మత్స్యకారుల సంక్షేమం, ముదిరాజుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.

ఆదివారం దిగువ మానేరు డ్యామ్ (ఎల్.ఎం.డి) తీర ప్రాంతానికి ఉదయం నడకకు వెళ్లినప్పుడుమత్స్యకారులతో ఆయన ముచ్చటించారు.

ఈ సందర్భంగా మత్స్యకారుల రోజువారీ దినచర్య, చేపలవేట,అమ్మకాలు, కుటుంబ పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలు, చేపలు పడుతున్నప్పుడు తీసుకుంటున్న జాగ్రత్తలు తదితర విషయాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. చేపల పెంపకం కోసం ప్రభుత్వం జలాశయాలు, చెరువుల్లో చేప పిల్లల్ని వదలడం జరిగిందన్నారు. జల ఆశయాలు చెరువులు కుంటల్లో నీరు ఉండడం వల్ల చేపల సంపద పెరిగిందని ఆయన చెప్పారు. ఆదాయం పెంచుకునే మార్గం మెండుగా ఉన్న చేపల పెంపకంపై మత్స్యకారులు దృష్టి సారించాలని ఆయనకు కోరారు. అలాగే వివిధ



వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా మత్స్యకారులు లబ్ధి పొందాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆరోపించారు.గత ప్రభుత్వం పథకాల పేరిట రాష్ట్ర ఖజానను కొల్ల గొట్టిందని, గత పాలకులు చేసిన అప్పులు తీర్చేందుకు తిరిగి అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ వారి సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతున్నదని ఎమ్మెల్యే వివరించారు.

# సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి భూమి పూజ

**మానకొండూర్ :ఆర్ సి మే 4 (తెలంగాణ వాణి)ఇల్లంతకుంట** మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ కోసం నిర్మించతలపెట్టిన భవన నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్స్ లాబ్ దోహద పడుతుందన్నారు. విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే సైన్సు పట్ల ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. అంతేకాకుండా తల్లిదండ్రులు కూడా ఈ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ ప్రాంత విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ఏ సమస్య ఉన్నా యాప్ ద్వారా తన దృష్టికి వస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు.



### గాలిపల్లి లో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

ఇల్లంతకుంట మండలం గాలి పెల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ రహదారులకు మహర్దశ కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నదని చెప్పారు.

### 'కోమటిరెడ్డి' మనమరాలి జన్మదిన వేడుకకు ఎమ్మెల్యే హాజరు

గాలిపెల్లి గ్రామంలో ఆదివారం జరిగిన ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మనమరాలి తొలి జన్మదిన వేడుకకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై చిన్నారికి శుభాశీస్సులు అందజేశారు.ఆయా కార్యక్రమాల్లో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి,పసుల వెంకటి, గుడిసె ఐలయ్య యాదవ్, ఎలగందుల ప్రసాద్, ఆకుల వెంకన్న, కేశవరెడ్డి, ఆనంద్ రెడ్డి, స్వప్న కరుణాకర్ రెడ్డి ,పాశం రాజేందర్ రెడ్డి, ఎం నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అల్లెపు రజనీకాంత్, కొమ్ముల నర్సింగం, ఎల్లారెడ్డి సంపత్ రెడ్డి, రమేష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పులి కృష్ణ, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కుంట రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మ దేవాలయ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం

**తెలంగాణ వాణి ప్రతినిధి, మే 04, చందుర్తి :** చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామంలో పెద్దమ్మ దేవాలయంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం రోజున అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చందుర్తి బిజెపి మండల అధ్యక్షులు, మొకిలె విజయేందర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్, వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య,మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లేశం, మండల ఉపాధ్యక్షులు%ఎ%చింత కుంట గంగాధర్,లోకోజు సతీష్, నాయకులు ఓబీసీ



జిల్లా ఉపాధ్యక్షులు చిలుమల హనుమాచారి,దళిత మోర్చా మండల అధ్యక్షుడు పాటి సుధాకర్,యువ మోర్చా మండల అధ్యక్షుడు మోత్కుపల్లి రాజశేఖర్, కిషన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు బోరుగాయ తిరుపతి,బిజెపి నాయకులు ముఖేష్,గుడిపెల్లి హరీష్,చందు, జంగిలి ప్రశాంత్,జంగిలి నవీన్, రాజు,కట్ట లింగంపేట గ్రామ యువకులు,ముదిరాజ్ సంఘ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**హైదరాబాద్ / శేరిలింగంపల్లి మే 04 (తెలంగాణవాణి విలేకరి )** జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శిని కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనం మన ప్రియతమ ప్రధానినరేంద్ర మోదీజనగణన తో పాటుకులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ శేరిలింగంపల్లి డివిజన్ మసీద్ బండ పార్టీ కార్యాలయం వద్ద నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీనాయకులతో కలిసి పాలభీషేకం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు శేరిలింగంపల్లి106 డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ఎల్లేష్ మాదాపూర్ డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధా కృష్ణయాదవ్ సోమయ్యయాదవ్ శ్రీనివాస్ అరవింద్ రాజేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## ప్రశాంతంగా నీట్ పరీక్షలు

**జగిత్యాల: మే 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)** జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల మండలం నాచుపల్లి జె ఎన్ టి యు లో ఆదివారం జరిగిన నీట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పరిశీలించారు. కొడిమ్యాల మండలం నాచుపల్లి జె ఎన్ టి యు లో నీట్ పరీక్ష సెంటర్లను పరిశీలించారు.జిల్లాలో మొత్తం 758 పరీక్ష విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. మొదటి సెంటర్లో 480 రెండవ సెంటర్లో 278 ఎగ్జామ్ రాయనుండగా 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్ష కేంద్రం కు హాజరైన విద్యార్థులు 1మొదటి పరీక్ష కేంద్రంలో 13 మంది ఆబ్సెంట్,2 రెండవ పరీక్ష కేంద్రంలో 05. ఐదుగురు ఆబ్సెంట్ మొత్తం 18 మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారని తెలిపారు. హాజరైన విద్యార్థులు మొత్తం 740 పరీక్షలు రాస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్ష లు ప్రశాంతత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జేఎన్టీయూ ప్రిన్సిపాల్ ప్రభాకర్, కొడిమ్యాల ఎమ్మార్వో రమేశ్, సీఐ, ఎస్సైలు అధికారులు పాల్గొన్నారు.




## ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్. : 04 మే (తెలంగాణ వాణి ప్రతినిధి)** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ చేపట్టారు ఈ నేపథ్యంలో వైద్యులు సిబ్బంది హాజరు రిజిస్టర్లను ఓపీ రిజిస్టర్ లను ఔషధాల నిల్వల రిజిస్టర్ లను తనిఖీ చేశారు అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు ప్రజల వైద్య సేవల నిమిత్తం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తారని ప్రజలకు వైద్యులు నర్సులు ప్రతిరోజూ అందుబాటులో ఉండాలని సూచించారు ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వేసవి దృష్ట్యా దవాఖానాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు సాధారణ ప్రసవాలను మరింతగా పెంచాలని ఆరోగ్య కేంద్రంలో అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలు వడదెబ్బకు గురికాకుండా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు ఈ పరిశీలనలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**పటిష్ట భద్రత నడుమ నీట్ పరీక్ష నిర్వహణ**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్. : 04 మే (తెలంగాణ వాణి ప్రతినిధి)** ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నీట్ పరీక్షల నిర్వహించనున్నట్లు తెలిపారు డిగ్రీ కళాశాలలో 366 మహిళా అభ్యర్థులు 121 మంది పురుష అభ్యర్థులు మొత్తం – 487 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు లైటింగ్ ఫ్యాన్లు తాగునీరు మూత్రశాలలు తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు ఏ విధమైన పేపర్ లీకేజీ గానీ మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా నీట్ పరీక్ష పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు అభ్యర్థులను రెండంచల నిశిత తనిఖీ తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు విద్యుత్ అతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు బయోమెట్రిక్ అటెండెన్స్ ఫోటో క్యాప్చరింగ్ చేపట్టుకున్నట్లు చెప్పారు ఈ విధంగా చేయడం వల్ల ఒకరి బదులు వేరొకరు పరీక్ష రాయడానికి వీలుండదన్నారు వేడి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు అత్యవసర సేవలకు గాను అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు అభ్యర్థులకు చల్లటి మంచినీరు అందించాలన్నారు మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించరని అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

# నీట్ పరీక్ష ప్రశాంతం

## పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( మే 4) :



జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మొత్తం 4680 మంది గాను 4574 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 106 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. నీట్ పరీక్షకు హాజరైన అభ్యర్థుల హాజరు శాతం 97.73 గా నమోదయింది. జిల్లాలో అత్యంత పకడ్బందీగా నిర్వహించిన ఈ పరీక్ష మధ్యాహ్నం రెండు నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సాగింది.హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రెండు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. కాజీపేట మండలం కడిపికొండ శివారులోని పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయ,సుబేదారిలోని యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు బాలరాజు, నవీన్ కుమార్, ఇతర అధికారులతో పాటు పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# భీం ఆర్మీ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

## శుభాకాంక్షలు తెలిపిన డా.బి.ఆర్ అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత జక్కనపల్లి గణేష్.



కరీంనగర్ టౌన్:మే 04 (తెలంగాణ వాణి)

తెలంగాణ భీమ్ ఆర్మీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షు డిగా లింగంపల్లి వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా సంకూరి రమేష్, కొలపాక వినోద్,ప్రధాన కార్యద ర్శిగా గసికంటి సంపత్,సంయుక్త కార్యదర్శిగా బండ శంకర్,ప్రచార కార్యదర్శిగా సుంకే హరికృష్ణ,జిల్లా కోశాధికారిగా న్యాత శ్రీధర్,కార్యద ర్శులుగా కోలపురి వెంకటేష్, తాడికొండ ప్రవీణ్,శనిగరపు సురేష్,సిరిసిల్ల రాజేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కమిటీకి డా.బి.ఆర్ అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత,యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్ శు భాకాంక్షలు తెలియజేశారు.వారి నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గిరి మహారాజ్, ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రయ్య లకు నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

# ఇదేమి యుద్ధం పుస్తకం ఆవిష్కరణ

కరీంనగర్ కల్చరల్:మే 04 (తెలంగాణ వాణి)



కరీంనగర్ కు చెందిన జనగాని యుగంధర్ రంచించిన కవితా సంపుటి "ఇదేమి యుద్ధం"పుస్తకాన్ని బహుభాషా వేత్త డాక్టర్ నలిమెల భాస్కర్ ఆదివారం ఫిలిం భవన్ లో ఆవిష్కరించారు.తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడిశెట్టి పురస్కారాల ప్రధాన సభలో ఈ పుస్తకాన్ని వెలువరించారు.కవి యుగంధర్ కవిత్వ పుస్తకాన్ని తన జీవిత భాగస్వామి ఎం.రేణుక కు ఈ సందర్భంగా అంకితమిచ్చారు. ప్రపంచాన్ని రెండేళ్లుగా కుదిపేస్తున్న ఇజ్రాయిల్ పాలస్తీనా,రష్యా ఉక్రేయిన్ యుద్ధాల భీభత్సానికి తల్లడిల్లి తాను 'ఇదేమి యుద్ధం' పుస్తకాన్ని రాశానని కవి జనగాం యుగంధర్ వెల్లడించారు.ఇదేమీ యుద్ధం,పుస్తకంలోని కవితలను కవి పెనుగొండ బసవేశ్వర్ సమీక్షించారు.కవి యుగంధర్ ను కవులు బంధుమిత్రులు శాలు వాలు,పుష్పగుచ్ఛాలతో ఘనంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కవులు నడిమెట్ల రామయ్య విలాసాగరం రవీందర్,తోట నిర్మల రాణి,పెనుగొండ సరసీజ,రామానుజం సుజాత,నీలగిరి అనిత, నసీరుద్దీన్,నెరువట్ల చైతన్య, కూకట్ల తిరుపతి,మోర అనిల్,పి ఎస్ రవీంద్ర,బి వి ఎం స్వామి, గుండు రమణయ్య,గాజుల రవీందర్,ప్రేమ సాగర్ రావు, ఎక్కలదేవి మధుశ్రీ,బుర్ర తిరుపతి, ఎం డి ఖలీద్,మురళి మధు, మొదలైన కవులు రచయితలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరయిన అతిధులకు,క్రియాశీల కార్యకర్తలకు నిర్వాహకులు జ్ఞాపికలను అందజేశారు.ఇట్టి ఆవిష్కరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా న భూతో నభవిష్యతిగా నడిపించిన తెలంగాణ రచయితల వేదిక కరీంనగర్..ఉమ్మడి శెట్టి రాదేయ లిటరరీ

# ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు

**పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక**

**ఇందిరమ్మ ఇల్ల ఎంపిక లో రాజకీయ జోక్యం లేదు**

**గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారుల పేర్లను డిస్ ప్లే చేయాలి**

**రెండు నెలల్లో రెండవ విడత ఎంపిక జరుగుతుంది నిరాశ చెందవద్దు**

**గత 10 సంవత్సరాల్లో ఏ గ్రామానికి డబుల్ బెడ్ రూం రాలేదు.. ఇప్పుడు ఊరూరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయి**

**గ్రామాల్లో అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా అందరూ కూర్చొని సయోధ్య కుదుర్చుకోవాలి**

**అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేస్తే చర్యలు - మంత్రి పొన్నం ప్రభాకర్**

తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( మే 4) :



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్లు ..ఇల్లు లేని నిరుపేదలకు అర్హులుగా ఎంపిక చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొదటి విడత ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఎవరైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక లో అవినీతి ఆస్కారం జరిగి అనర్హుల ఎంపిక చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకటికి రెండు సార్లు పరిశీలించిన తరువాత ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక జరగాలని పేర్కొన్నారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పేర్లను గ్రామాల్లో డిస్ ప్లే చేయాలని ఆదేశించారు.గత పది సంవత్సరాల్లో ఏ గ్రామానికి డబుల్ బెడ్ రూమ్ రాలేదని, ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు ప్రతి గ్రామానికి వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు.ఇళ్లు రాని వారు నిరాశపడాల్సిన అవసరం లేదని రెండు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారుల ఎంపిక ప్రారంభమవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక లో గ్రామాల్లో సయోధ్య లేక ఇబ్బందులు పడవద్దని గ్రామాల్లో అందరూ కూర్చొని అర్హతలో అతిపెదవాడికి ఇల్లు రావాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

# జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర.

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రతిజ్ఞ చేసిన ఎమ్మెల్యే.



చిట్యాల మే 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)

చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథులుగా జై బాపూ, జై భీమ్, జై సంవీధాన్ పరిశీలకులు పున్న కైలాస్ నేత, డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం అక్కడున్న వారితో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం యాత్రనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ. మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేడ్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో
ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఉద్యోగాలు కల్పించాం. పేదలకు సన్నబియ్యాన్ని అందిస్తున్నాం. ఉచిత కరెంట్ అందిస్తున్నాం. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాం. ముందు ముందు ఇంకా ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ యాత్రలో ఎమ్మెల్యే తో గాజర్ల అశోక్, పులి తిరుపతిరెడ్డి, భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ముగిరాల మధు వంశీకృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య,టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, చిలుకల రాయకొమూరు, గడ్డం కొమురయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్ , మైదం రాజ్ కుమార్, శనిగరం మొగిలి, ఆరెపల్లి నరసింహారాములు, చిలుముల మొగిలి, ఓరం సమ్మయ్య, గుర్రం అశోక్,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

# రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం.

- జిల్లాలో సాగునీరు ఇబ్బందులు దూరం చేసేందుకే పనులు.
- ధాన్యం కొనుగోళ్లు, తూకం తదితర అంశాలపై అన్నదాతలు దాతలు ఆలోచన చేయాలి.
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.
- మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ నుంచి నీటి విడుదల చేసిన.
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



సిరిసిల్ల మే 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)

రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కోనరావుపేట మండలం మల్కపేటలోని మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వార నీటిని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆదివారం నీటిని విడుదల చేశారు. అనంతరం సభలో విప్ మాట్లాడారు.ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కుడి కాలువ కు నీటిని విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు.మల్కపేట రిజర్వాయర్ కుడికాలు ద్వారా వేములవాడ నియోజకవర్గంలోని 12 గ్రామాలకు సాగునీరు అందనుందని విప్ వెల్లడించారు. ప్యాకేజీ లైన్ లో భాగంగా మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ ద్వారా కోనరావుపేట మండలం మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్త, సుద్దాల, రామన్నపేట, మంగళపల్లి గ్రామాలకు, అలాగే వేములవాడ మండలం మారుపాక వరకు నీటిని విడుదల చేశామని తెలిపారు. మల్కపేట కుడి కాలువకు 250 క్యూసెక్కులు విడుదల చేశామని, దాదాపు 8 వేల ఎకరాలకు సాగునీరు, అలాగే ఆయా గ్రామాలకు తాగునీరు అందుతుందని విప్ వివరించారు.పదేళ్లుగా పడావు పడ్డ కాలువ పనులను పూర్తి చేసి అందులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగిందని తెలిపారు.రైతులకు సాగునీరు అందించిన లక్ష్యంతో మంత్రులతో మాట్లాడి ఎల్లారెడ్డిపేట వరకు రైతాంగానికి నీటిని విడుదల చేయడం జరిగిందని వివరించారు.ఆరోజు మెయిన్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి అక్కపల్లి, బుగ్గ రాజేశ్వర తండా, అల్మాస్పూర్ రాజన్నపేట దేవుని గుడి తండా, గొల్లపల్లి బాకృం పల్లి తిమ్మాపూర్ వరకు నీటిని విడుదల చేయడం జరిగిందని చెప్పారు. సుమారు 5000 ఎకరాలకు సాగు నీరు విడుదల చేయడం జరిగిందని విప్ గుర్తు చేశారు .ఎక్కడ ఇబ్బంది ఉన్నా దాన్ని తీర్చే బాధ్యత తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందజేసి కాలువ పనులు ప్రారంభం చెసి నీటిని విడుదల చేశామని తెలిపారు.ఎడమ కాలువ కోసం ఇప్పటి వరకు 70 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని మరో 70 ఎకరాలు భూసేకరణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.గత బకాయిలను కూడా చెల్లించడం జరిగిందని విప్ వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ధనిక పేద తేడా లేకుండా మేనిఫెస్టో లో చెప్పకున్నా సన్నం బియ్యం పంపిణీ చేయడం.జరుగుతుందన్నారు..అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే మల్కపేట రామాలయం వరకు 90 లక్షలతో సీసీ రోడు నిర్మాణం చేపట్టడం జరిగిందని, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసామని విప్ తెలిపారు.

ధాన్యం కొనుగోలు పై ఆందోళన చేసిన వారు తెలుసుకోవాలి...

ఇటీవల కొందరు వరి ధాన్యం కొనుగోలు పై ఆందోళనలు చేశారని, వారు ఒక విషయం తెలుసుకోవాలని సూచించారు. సిరిసిల్ల జిల్లాలో యాసంగి మే 01 నాటికి 2021-22 లో 233 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని,
2022-23 లో 9 వేల 424 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని వెల్లడించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2023-24 లో 67 వేల 520 మెట్రిప్ టన్నులు, ఈ సీజన్లో ఈ ఏడాది నిన్నటి వరకు 72 వేల 484 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశామని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఒక రైతుతో మాట్లాడితే గతంలో ఏ విధంగా మోసం చేశారో చెప్పారని వివరించారు.తాలు తప్ప పేరుతో రైతులను మోసం చేసి సంచికి 44 కిలోలు జోకీ రైతులను నిలువునా ముంచారని విమర్శించారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ ఇవ్వకున్నా రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని ఇంటర్మీడియట్ గోదాములు పెట్టి వడ్లను దిగుమతి చేసుకోవడం జరుగుతుందన్నారు...

ధర్మారం గ్రామంలో 4 మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రం

మహిళ తల్లులను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో 600 కొట్లు బ్యాంకు లింకేజి చేయడం జరిగిందన్నారు..కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో 4 మెగావాట్ల సోలార్ పవర్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు.ఇప్పటికే 30 లక్షలతో ఎలక్ట్రిక్ బస్సు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. మహిళలు ముందుకు వస్తే రైస్ మిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

ధరణి చట్టంతో రైతులు చాలా ఇబ్బంది పడ్డారని వాటిని పరిష్కరించేందుకే భూ భారతి చట్టం అమలు చేయనున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు కచ్చకాయల ఎల్లయ్య, రొండి రాజు, చెలుకల తిరుపతి వైస్ చైర్మన్ ప్రభాకర్ ,జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి ఈ ఈ కిషోర్, డీఈలు సత్యనారాయణ, వినోద్, శ్రీనివాస్ నీటిపారుదల శాఖ అధికారులు, డి ఆర్ డి ఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు పట్టుదలతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి.

కరీంనగర్ బ్యూరో మే 04 (తెలంగాణ వాణి)

డెమొక్రటిక్ సంఘ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని వీ కన్వెన్షన్ హాల్ లో గ్రామీణ మహిళ నాయకత్వ కార్యక్రమం కింద మహిళా సంఘం వార్షిక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సినీ నటి రెజీనా కసాండ్రా. ఓర్పుకు మహిళలు మారుపేరూ అని, క్రమశిక్షణ పట్టుదల కృషి కటోర శ్రమతో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. డెమొక్రటిక్ సంఘ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని బొమ్మకల్ బైపాస్ రోడ్ లో ఉన్న వీ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం గ్రామీణ మహిళ నాయకత్వ కార్యక్రమం కింద మహిళా సంఘం వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రముఖ నటి డెమొక్రటిక్ సంఘ సహ వ్యవస్థాపకురాలు రెజీనా కాసాండ్రా, సంస్థ వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త ఎంఆర్ఎస్కే చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడారు. మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో ముందుండాలని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న మహిళలు సమస్యలపై చక్కగా మాట్లాడాలని, వారు చెప్పిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలనీ, అప్పుడే నాయకులుగా రాణిస్తారని తెలిపారు. లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలతో ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి, తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా గ్రామాల్లో అనాధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని, విద్యార్థులు మహిళలు వృద్ధుల సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. కోతులు, కుక్కలకు మానవులతో అనుబంధం ఎక్కువగా ఉంటుందని వాటిపై దాడులు చేయకుండా సంరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లాలోని మహిళా మణులు అందరూ మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు మరింత చైతన్యవంతులు కావాలని, పురుషుల ప్రోత్సాహం లేకుండానే అన్ని రంగాల్లో ముందుకెళ్లేలా కృషి చేయాలని, ఆ దిశగా ప్రస్తుతం ముందడుగు పడుతున్నదని పేర్కొన్నారు. మహిళలు చైతన్యవంతులైనప్పుడే సమాజం చైతన్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం మహిళలు కృషి చేయాలని, ప్రైవేట్ పాఠశాలల పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలను, మహిళా నాయకత్వాన్ని పెంపొందించడానికి లాభాపేక్షలేకుండా డెమొక్రటిక్ సంఘ సంస్థ కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆ సంస్థ గ్రామాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తూ మహిళల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయడం శుభ పరిణామమని తెలిపారు. డెమొక్రటిక్ సంఘ సంస్థ ఏర్పాటు చేసిన మహిళా సంఘాలకు సైతం ప్రభుత్వం తరపున తోడ్పాటు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వీరికి సైతం స్కూల్ యూనిఫామ్ లు కుట్టే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రముఖ నటి డెమొక్రటిక్ డెమొక్రటిక్ సంఘ సహ వ్యవస్థాపకురాలు రెజీనా కాసాండ్రా, సంస్థ వ్యవస్థాపకుడు ఎంఆర్ఎస్కే చైతన్య మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు అంటే స్టేజి మీద మాట్లాడం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో అన్యాయాన్ని ఎదిరించడం తోపాటు సమస్యలపై గల మెత్తడమే లక్ష్యంగా మహిళలు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. తమ సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో మహిళా సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని వారిలో చైతన్య నింపేందుకు ప్రత్యేక కార్యక్రమాల రూపొందిస్తున్నామని తెలిపారు. మహిళలకు నాయకత్వ లక్షణాలు పెంపొందించే దిశగా తమ సంస్థ ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. మహిళ నాయకత్వం మార్పుకు మార్గదర్శనమని పేర్కొన్నారు. మహిళలందరికీ రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కులను తెలపడంతో పాటు వారినీ అన్ని రంగాల్లో నిష్ణాతులను చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన దాదాపు 25 మంది మహిళా సంఘాల ప్రతినిధులు వివిధ సమస్యలు పలు అంశాలపై మాట్లాడారు.

# రూ.100 కోట్లకు చేరువలో 'హిట్ 3'

నాని 'హిట్ 3' బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లతో దూసుకెళ్తోంది. 3 రోజుల్లోనే రూ.82 కోట్ల వసూళ్లు రాబట్టింది. వీకెండ్ కావడంతో ఆదివారం రూ.100 కోట్ల క్లబ్‌లో చేరే ఛాన్స్ ఉంది.

నేచురల్ స్టార్ నాని 'హిట్ 3'తో ( భారీ హిట్ కొట్టారు. బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లతో దూసుకెళ్తూ.. నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది మూవీ. అతి త్వరలోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరనుంది.

**3 రోజుల్లోనే రికార్డు కలెక్షన్లు**

శైలేష్ కొలను దర్శకత్వం వహించిన 'హిట్ 3' మూవీ మే 1న గురువారం ప్రేక్షకుల ముందుకు రాగా.. 3 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.82 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. వీకెండ్ ఆదివారం కావడంతో ఈ రోజు రూ.100 కోట్ల మార్క్ దాటి కలెక్షన్లు రాబట్టే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

ఫస్ట్ డే రూ.43 కోట్లకు పైగా కలెక్షన్లు రాగా.. నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్ మూవీగా రికార్డులకెక్కింది. ఇక రెండో రోజు కూడా రూ.20 కోట్లకు పైగా వసూళ్లు సాధించగా.. తాజాగా రూ.82 కోట్లకు రీచ్ అయ్యింది. ఇక రూ.100 కోట్ల క్లబ్‌లో రీచ్ కావడమే పెండింగ్. ఈ జోష్‌తో దర్శక, నిర్మాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఫ్యామిలీ ఆడియన్స్, చిన్న పిల్లలు ఈ సినిమాకు రావొద్దని మూవీ టీం ముందే హెచ్చరించింది. ఈ క్రమంలో తొలి 2 రోజుల్లో థియేటర్ల మాస్ యూత్ ఆడియన్స్ హవా ఎక్కువగా కనిపించింది.పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నాని అదరగొట్టారు. మాస్ యాక్షన్, వయలెన్స్‌తో మూవీ సెకండాఫ్ మొత్త బ్లడ్ బాత్‌లానే కనిపిస్తుంది. అందుకే చిన్న పిల్లలు ఈ సినిమాకు దూరంగా ఉండాలని మేకర్స్ మొదటి నుంచీ చెప్తూ వచ్చారు. నాని సొంత బ్యానర్ వాల్ పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై ప్రశాంతి తిపిర్నేని ఈ మూవీని నిర్మించారు. నాని సరసన కేజీఎఫ్ ఫేం 'శ్రీనిధి శెట్టి' నటించగా.. రావు రమేష్, కోమలీ ప్రసాద్, సూర్య శ్రీనివాస్ ఇతర కీలక పాత్రలు పోషించారు. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందించారు.

**ఫ్యామిలీ ఆడియన్స్ కూడా..**

గత రెండు రోజులుగా అబ్జర్వ్ చేస్తున్నామని.. ఫ్యామిలీ ఆడియన్స్ కూడా థియేటర్లకు క్యూ కడుతున్నారని డైరెక్టర్ శైలేష్ కొలను తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ముఖ్యంగా లేడీస్‌కు నాని క్యారెక్టర్ నచ్చడం సర్‌ప్రైజింగ్‌గా అనిపిస్తుందన్నారు. డిఫరెంట్ రోల్, మాస్ లుక్ చూసేందుకు ఎక్కువగా వస్తున్నారని అనుకుంటున్నామన్నారు. ఆడియన్స్ రెస్పాన్స్ అద్భుతంగా ఉందంటూ శైలేష్ ఆనందం వ్యక్తం చేశారు.



## నితిన్ 'తమ్ముడు' రిలీజ్ డేట్ వచ్చేసింది




నితిన్ అవెయిటెడ్ మూవీ 'తమ్ముడు' రిలీజ్ డేట్ వచ్చేసింది. దర్శకుడు వేణు శ్రీరామ్ బర్త్ డే సందర్భంగా ఓ ఫన్నీ వీడియోతో మేకర్స్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు.

టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ అవెయిటెడ్ మూవీ 'తమ్ముడు' ఈ మూవీ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచీ భారీ హైప్ క్రియేట్ అయ్యింది. ఇప్పటికే పలుమార్లు రిలీజ్ వాయిదా పడగా.. అసలు రిలీజ్ ఎప్పుడా? అంటూ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూశారు. తాజాగా.. వారి సస్పెన్స్‌కు తెరపడింది.రిలీజ్ ఎప్పుడంటే? ఈ మూవీకి 'వకీల్ సాబ్' ఫేం వేణు శ్రీరామ్ ) దర్శకత్వం వహిస్తుండగా ఆయన బర్త్ డే సందర్భంగా రిలీజ్ డేట్ ప్రకటిస్తూ మూవీ టీం సడెన్ సర్ ప్రైజ్ ఇచ్చింది. జులై 4న ఈ సినిమా రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ ఓ ఫన్నీ వీడియోతో చేయడం ఆసక్తి రేపింది.

హీరోయిన్స్ వర్ష బొల్లమ్మ సప్తమి గౌడతో పాటు ఒక్కొక్కరుగా యాక్టర్స్ దర్శకుడు వేణు శ్రీరామ్ దగ్గరకు వస్తూ ఉంటారు. బర్త్ డే విషెష్ చెప్పేందుకే వస్తున్నారని ఆయన భావించగా.. మూవీ రిలీజ్ డేట్ ఎప్పుడంటూ అసహనంగా అడగడం.. వేణు శ్రీరామ్ ఫన్నీగా ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వడం నవ్వులు పూయించింది. త్వరగా రిలీజ్ డేట్ చెప్తే ప్రమోషన్స్ చేసుకుంటామంటూ వాళ్లు అడగడం ఫన్నీగా ఉంటుంది. చివరకు నిర్మాత దిల్ రాజు ఆయనతో కేక్ కట్ చేయించి రిలీజ్ డేట్ చెప్పారు.

# కేకేఆర్ స్టన్నింగ్ విక్టరీ..

## కీలకదశలో రాజస్థాన్ ను నిలువరించిన డిఫెండింగ్ చాంపియన్.. పరాగ్ పోరాటం వృథా

కీలకమ్యాచ్ లో కేకేఆర్ సత్తా చాటింది. రాయల్స్ తో మ్యాచ్ లో కీలకదశలో సత్తా చాటి, విజయం సాధించింది. దీంతో 11 పాయింట్లతో టాప్-6కు చేరుకుంది. పరాగ్ ఒంటరి పోరాటం జట్టును గెలిపించ లేక పోయింది.

ప్రతి మ్యాచ్ గెలవాల్సిన స్థితిలో ఆడుతున్న కోల్ కతా నైట్ రైడర్స్ సత్తా చాటింది. ఆదివారం రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్ లో ఒక్క పరుగుతో ఉత్కంఠభరిత విజయం సాధించింది. తాజా ఫలితంతో పాయింట్ల పట్టికలో ఆరో ప్లేస్ కు ఎగబాకిన కేకేఆర్, 11 పాయింట్లతో నిలిచింది. టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కోల్ కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 206 పరుగులు చేసింది. అంద్రీ రసెల్ స్టన్నింగ్ ఫిఫ్టీ (25 బంతుల్లో 57 నాటౌట్, 4 ఫోర్లు, 6 సిక్సర్లు) తో సత్తా చాటాడు. అనంతరం ఛేజింగ్ లో రాయల్స్.. 20 ఓవర్లలో 8 వికెట్లకు 205 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ రియాన్ పరాగ్ కెప్టెన్ ఇన్నింగ్స్ (45 బంతుల్లో 95, 6 ఫోర్లు, 8 సిక్సర్లు) తో చివరి కంటా నిలిచి, జట్టును గెలిపించేందుకు విఫలయత్నం చేశాడు. బౌలర్లలో వరుణ్ చక్రవర్తి రెండు వికెట్లు తీసి, పొదుపుగా బౌలింగ్ చేశాడు.


రస్సెల్ జోరు..

ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేకేఆర్ కు శుభారంభం దక్కలేదు. విధ్వంసక ఆల్ రౌండర్ సునీల్ నరైన్ (11) త్వరగానే ఔటయ్యాడు. ఈ దశలో మరో ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ (35), కెప్టెన్ అజింక్య రహానే (30) ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశాడు. వీరిద్దరూ స్ట్రైక్ రొటేట్ చేస్తూ, నెమ్మదిగా పరుగులు జోడించారు. ఈ క్రమంలో రెండో వికెట్ కు 56 పరుగులు జోడించారు. ఆ తర్వాత గుర్బాజ్ ఔటైనా..అంగ్ క్రిష్ రఘువంశీ (44) ధాటిగా ఆడాడు. రహానే యాంకర్ ఇన్నింగ్స్ తో అలరించి, కాసేపటికి ఔటయ్యాడు. ఈ దశలో బ్యాటింగ్ కు దిగిన రసెల్ విజృంభించి ఆడాడు. పది బౌండరీలతో పర్యాటక బౌలర్లను చితక్కొట్టాడు. మరో ఎండ్ లో రఘువంశీ కూడా ధాటిగా ఆడాడు. ఈ నేపథ్యంలో 22 బంతుల్లోనే రసెల్ ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఆఖర్లో రఘువంశీ ఔటైనా, రింకూ సింగ్ (19 నాటౌట్) ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు.

పరాగ్ ఒంటరి పోరాటం..

తనను రిటైన్ చేసుకున్నందుకుగాను ఈ మ్యాచ్ లో అందుకు తగ్గ ఫలితాన్ని ఈ మ్యాచ్ పరాగ్ చూపించాడు. భారీ టార్గెట్ తో బరిలోకి దిగిన రాయల్స్ కు శుభారంభం దక్కలేదు. వరుస విరామాల్లో వైభవ్ సూర్యవంశీ (4), కునాల్ సింగ్ రాథోడ్ డకౌట్, ధ్రువ్ జురెల్ డకౌట్, వనిందు హసరంగా డకౌట్ తోపాటు ఫామ్ లో ఉన్న ఓపెనర్ యశస్వి జైస్వాల్ (34) ఔటవడంతో 71 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ఈ దశలో మ్యాచ్ ను మలుపు తిప్పే భాగస్వామ్యాన్ని పరాగ్, షిమ్రాన్ హిట్ మెయర్ (29) నమోదు చేశారు. హిట్ మెయర్ నెమ్మదిగా ఆడి యాంకర్ రోల్ పోషించగా, పరాగ్ మాత్రం డాషింగ్ బ్యాటింగ్ తో దుమ్ము రేపాడు. ఈ క్రమంలో 27 బంతుల్లోనే తను ఫిఫ్టీని పూర్తి చేసుకున్నాడు. ఇక భాగస్వామ్యం కూడా పెరిగి, రాయల్స్ మ్యాచ్ లోకి వచ్చింది. అయితే గేర్ మార్చి హిట్టింగ్ కు దిగుదామనే తరుణంలో హిట్ మెయర్ ఔటయ్యాడు. దీంతో ఆరో వికెట్ కు నమోదైన 92 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఈ తర్వాత పరాగ్ కూడా ఔటవ్వడంతో రాజస్థాన్ ఆశలు ఆవిరయ్యాయి. చివర్లో శుభమ్ దూబే (25 నాటౌట్) జట్టును గెలిపించేందుకు విఫలయత్నం చేశాడు. మిగతా బౌలర్లలో హర్షిత్ రాణా, మొయిన్ అలీకి రెండేసి వికెట్లు దక్కాయి.










## హీరో టూ జీరో.. చెన్నై సూపర్ కింగ్స్ పతనానికి కారణాలు ఏమిటి?

2025 ఎ ఈ సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్ రేసు నుంచి అందరి కంటే ముందుగా తప్పుకుంది. ఇంతకీ సీఎస్కే పతనానికి కారణాలు ఏమిటి? విశ్లేషకులు, ఫ్యాన్స్ ఏమనుకుంటున్నారు.

ఎప్పుడూ ఎవరూ నెంబర్ వన్ స్థానంలోనే ఉండిపోరు. ప్రతిదానికి ఉచ్ఛ స్థితి.. అధమ స్థాయి ఉంటాయి. ప్రస్తుతం అలాంటి ఇబ్బందినే ఫేస్ చేస్తోంది చెన్నై సూపర్ కింగ్స్ జట్టు. ఐపీఎల్ చరిత్రలోనే మోస్ట్ సక్సెస్ఫుల్ టీమ్స్ లో ఒకటిగా పేరు పొందిన చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ లో కనీసం ప్లే ఆఫ్ చేరుకోలేక ఇబ్బంది పడుతోంది. ప్లే ఆఫ్ సంగతి దేవుడెరుగు పాయింట్ల పట్టికలో లాస్ట్ లో ఉండిపోవడం ఆ జట్టు ఫ్యాన్స్ ని కలిచి వేస్తోంది. అంతటి మేటి జట్టుకు ఇలాంటి పరిస్థితి ఏంటా అని సగటు సీఎస్కే ఫ్యాన్ గుండె ముక్కలైపోయిన పరిస్థితి సోషల్ మీడియా చూస్తే తెలుస్తుంది. ఈ సీజన్లో సీఎస్కే ఇలా పతనం అవ్వడానికి కొన్ని ముఖ్యమైన కారణాలే ఉన్నాయని స్పోర్ట్స్ ఎనలిస్ట్ లు చెబుతున్నారు.

1) జట్టు వేలం దగ్గరే పొరబాటు చేసిన %జూఖ% యాజమాన్యం

ఈసారి ప్లేయర్స్ కొనుగోలులోనే సీఎస్కే యాజమాన్యం పెద్ద పొరపాటు చేసింది. పవర్ హిట్టింగ్ బ్యాటర్లను తీసుకునే ఆలోచన బదులు ఎక్కువగా స్పిన్నర్ల మీద దృష్టి పెట్టింది. ఎలాగూ అన్ క్యాప్డ్ ప్లేయర్గా ధోనిని తక్కువ రేట్ కి దక్కించుకున్నాం.. శివం దూబే జట్టులోనే ఉన్నాడు కాబట్టి వేరే హిట్టర్స్ అవసరం లేదని భావించారో ఏమో కానీ ఆ స్ట్రాటజీ మాత్రం వర్కౌట్ కాలేదు. ఇషాన్ కిషన్, %ఖూ% రాహుల్ ఇలాంటి వాళ్లు ఆ సమయానికి అందుబాటులో ఉన్నా వాళ్ళ కోసం సీఎస్కే ట్రై చేయనేలేదు అనే విమర్శ ఇప్పుడు వినిపిస్తోంది. ఒకపక్క వైభవ్ సూర్యవంశీ లాంటి చిన్న వయసు క్రికెటర్లు భారీ షాట్లతో విరుచుకుపడుతుంటే సీఎస్కే మాత్రం ఇంకా విజయ శంకర్, రాహుల్ త్రిపాఠి లాంటి వాళ్ళ మీదే నమ్మకం ఉంచుతూ వచ్చింది. ఐపీఎల్ ప్రారంభించిన నాటికి ప్రస్తుత సీజన్కు పూర్తిగా ఆట స్వరూపమే మారిపోయింది అన్న విషయాన్ని చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం మర్చిపోయింది అని స్పోర్ట్స్ ఎక్సపర్ట్స్, మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు.

2) ఘోరంగా ఫెయిల్ అయిన బ్యాటర్లు

ఐపీఎల్ 2025 సీజన్లో అన్ని జట్లు కలిపి చేసిన పరుగుల లెక్కన టాప్ 20 బ్యాట్స్మెన్ తీసుకుంటే ఆ 20 మందిలో ఒక్క సీఎస్కే ప్లేయర్ కూడా లేడు అంటే నమ్మగలరా..? కానీ అదే నిజం. ఈ ఆర్టికల్ రాసే సమయానికి 21వ స్థానంలో రవీంద్ర జడేజా (260) , 23వ స్థానంలో శివం దూబే (256) ఉన్నారు. వీరికి మొదటి స్థానంలో ఉన్న విరాట్ కోహ్లీకి (505 పరుగులు) మధ్య తేడా అటుఇటు గా 250 పరుగులు. అంటే సగానికి సగం తేడా. ఇది చాలు చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ ఎంత అధ్వానంగా సాగింది అనడానికి. యువ సంచలనం ఆయుష్ మాత్రే నిన్నటి మ్యాచ్లో అదరగొట్టినా చెన్నై ను గట్టు ఎక్కించడానికి అది సరిపోలేదు. ఎన్నో ఆశలు పెట్టుకున్న రచిన్ రవీంద్ర (191 పరుగులు ) కూడా ఈ సీజన్లో చేతులు ఇత్తేసాడు. ఇక అభిమానులకు బాధ కలిగించినా మహేంద్ర సింగ్ ధోని ఈ సీజన్లో ఘోరంగా విఫలమయ్యాడని చెప్పక తప్పదు. ఒక్క మ్యాచ్ మినహా మిగిలిన వాటిలో తన మెరుపులు లేవు. చివరి దాకా వచ్చిన మ్యాచ్‌లను సైతం ఫినిష్ చేయలేకపోతున్నాడు.

3) పర్వాలేదు అనిపించుకున్న బౌలింగ్ - కానీ

బౌలింగ్లో మాత్రం చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ లో కొంతమేర పరవాలేదు అనిపించుకుంది. సీజన్ మొత్తం మీద టాప్ టెన్ లో మూడో స్థానంలో నూర్ అహ్మద్ (16 వికెట్స్), ఏడో స్థానంలో ఖలీల్ అహ్మద్ (14 వికెట్స్) ఉన్నారు. పతిరాణా (12 వికెట్స్) తో 18 వ స్థానం లో కొనసాగుతున్నాడు. సీఎస్కే బౌలర్లు వికెట్స్ బాగానే తీసినా పరుగులు మాత్రం ధారాళంగా సమర్పించుకున్నారు. పతిరాణా అయితే వైడ్లు విపరీతంగా వేశాడు. నిన్నటి మ్యాచ్లో ఆర్సీబీ బ్యాట్స్మెన్ రొమారియో షెఫర్డ్ అయితే సీఎస్కే బౌలర్ ఖలీల్ అహ్మద్ ఓవర్లో ఏకంగా 33 పరుగులు కొట్టి రికార్డు సృష్టించాడు.

4) జట్టులో కుదరని కూర్పు

బహుశా ఐపిఎల్ 2025 లో ఏ జట్టు మార్చనన్ని కాంబినేషన్లను %జూఖ% ట్రై చేసింది. 20 కి పైగా ఆటగాళ్లను వేరే వేరే మ్యాచ్ ల్లో ట్రై చేసింది. కానీ అలా వచ్చిన ఆటగాళ్లు ప్రభావం చూపింది చాలా తక్కువ. మరోవైపు %=జదీ% ని తీసుకుంటే జట్టులోకి వచ్చిన ప్రతి ఆటగాడు ఒక్కో గేమ్ లో మ్యాచ్ విన్నర్లు గా మారారు. విరాట్ కోహ్లీ, పటిదార్, ఫిల్ సాల్ట్, హెజెల్ వుడ్, షెఫర్డ్, ఎంగిడి,బెతేల్, కృనాల్ పాండ్య, భువి ఇలా చాలామంది మ్యాచ్ విన్నింగ్ లో తమ పాత్రను సమర్థవంతం గా పోషిస్తున్నారు. %జూఖ% లో ఆ విన్నింగ్ కాంబినేషన్ కుదరడం లేదు.

ధోని ఎంత గొప్ప ఆటగాడో.. ఎంత మంచి కెప్టెనో ప్రపంచం మొత్తానికి తెలుసు. అయితే ఇటీవల సీఎస్కే అభిమానులు ధోనికి విపరీతంగా వ్యక్తి పూజ చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. చివరికి ధోని బ్యాటింగ్ కోసం సొంత జట్టులో ఆడే టాప్ ఆర్డర్ తొందరగా అవుట్ అయిపోవాలని వారు కేకలు పెడుతున్నారంటేనే పరిస్థితి అర్థం అవుతోంది.




Printed, Published and Ownd by: JERIPOTHULA SAMPATH, PRINTED AT SRI BALAJI,H.NO:4-485, TILAK ROAD,DIST: KARIMNAGAR-505 001(TELANGANA)PUBLISHED AT H.NO 3-6-307, SUBHASH NAGAR, KARIMNAGAR, MDL, DIST: KARIMNAGAR -505 001 (T.S) EDITOR : JARIPOTHULA SAMPATH,RNI , NO APTEL /2012/53127 CELL :9912758107 Email:telanganavani1@gmail.com